


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 29 డిసెంబర్ 2025 | 17 పేజీలు

# ఇక సహకార సంఘాల్లో నామినేటెడ్ పదవులు

- రద్దైన పీఏసీఎస్, డీసీసీబీ సొసైటీలు
- మార్కెట్ కమిటీల మాదిరిగా నియామకాలు
- సంక్రాంతిలోగా పాలక మండళ్లు భర్తీ
- అవినీతి, అక్రమాలకు ఆజ్యం
- పాత పద్ధతినే కొనసాగించాలని రైతుల డిమాండ్




సూర్య కోనరావుపేట

ప్రభుత్వం సహకార సంఘాలలో పాలక వర్గాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నామినేటెడ్ పాలక మండళ్లుగా సహకార సంఘాల పాలకవర్గాలు ఏర్పాటు కానున్నాయి.మార్కెట్ కమీటీ మాదిరిగా నియామకాలు చేపడుతారు.నామినేటెడ్ పదవులు భర్తీచేస్తే అధికార పార్టీ చెందిన రైతుల సొసైటీలో సభ్యులుగా ఉంటారు.సొసైటీలో అవినీతి అక్రమాలకు పాల్పడినా అంతగా చర్యలు ఉండవని రైతులు భావిస్తున్నారు. దీనివల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వాపోతున్నారు. 2లో

## నియోజకవర్గంలో ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తా

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య గంగాధర

చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మంగపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లింగాల లింగయ్య, ఉపసర్పంచ్ నల్ల హన్మంతు, వార్డు మెంబర్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజా కార్యాలయంలో పార్టీ  కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలన అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, తోట సంధ్య, కరీం ,మ్యాక వినోద్ , తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి యథావిధిగా ప్రజావాణి



- కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా సోమవారం నుంచి కొనసాగించనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

- సీపీ గౌస్ ఆలం ఐపీఎస్
- నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఆంక్షలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



సూర్య కరీంనగర్ ప్రతినిధి

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేక ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. 2లో

# ఇక సహకార సంఘాల్లో నామినేటెడ్ పదవులు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 823 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్), 9 జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల (డీసీసీబీ) ఎన్నికైన పాలకవర్గాలను రద్దు చేస్తూ ఈనెల 19న అధికారిక ఉత్తర్వులు విడుదలైన విషయం తెలిసిందే. అదనంగా 131 సహకార సంఘాలను కొత్తగా ఏర్పాటు చేయనున్నట్టు సమాచారం. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 24 సొసైటీలున్నాయి. కొత్తగా ఏర్పడిన మండలాల్లో అదనంగా సొసైటీలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో జిల్లాలో సొసైటీలు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ఇకపై నామినేటెడ్ పాలక మండళ్లను సహకార సంఘాల పాలకవర్గాలు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ కమిటీల తరహాలో నియామకాలు జరగనున్నాయి. రాబోయే సంక్రాంతి లోపు పాలకవర్గాల ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రతి పీఏసీఎస్ కు 13 మందితో పాలకవర్గాలు ఏర్పాటు కానున్నాయి. అందులో చైర్మెన్, వైస్ ఛైర్మన్ తో పాటు 11 మంది డైరెక్టర్లు ఉంటారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మూడు డైరెక్టర్ పోస్టులు ఇవ్వనున్నారు. అయితే, సొసైటీల్లో సభ్యత్వం ఉన్న రైతులకు మాత్రమే పాలకవర్గాల్లో అవకాశం కల్పించనున్నారు. ఎన్నికల ఖర్చులు, గొడవలు నివారణే లక్ష్యంగా తాజాగా పీఏసీఎస్, డీసీసీబీలను ప్రభుత్వం రద్దు చేసింది.




**- సొసైటీలలో ఇలా ఆదాయం...!**

రైతు శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన సహకార సంఘాలలో ప్రతి వ్యవసాయ సీజన్లో ఆదాయాన్ని సమకూర్చుకుంటుంది. ప్రధానంగా సొసైటీలో రైతులకు ఇచ్చే పంట రుణాలపై వచ్చే వడ్డీ ప్రధాన ఆదాయంగా ఉంటుంది. మధ్య దీర్ఘకాలిక రుణాలు (బోర్లు ట్రాక్టర్లు వ్యవసాయంత్రాలు). ప్రభుత్వం వడ్డీ సబ్సిడీ ఇస్తే కూడా సంఘానికి బ్యాంకు నుంచి కమిషన్ వస్తుంది. ఎరువులు విత్తనాలు పురుగుల మందు విక్రయం వల్ల ప్రభుత్వ ప్రయివేటు సంస్థల నుంచి లాభం వస్తుంది. సోసిటీల ఆధ్వర్యంలో ప్రతి సీజన్లోనూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. అలా ధాన్యం కొనుగోలు చేసిన దానికి కమీషన్ రూపంలో పెద్ద ఎత్తున సొసైటీలకు ఆదాయం వస్తుంది. రైతు భరోసా పంట బీమా, ఇతర పథకాల అమలు, ప్రభుత్వం ఇచ్చే సేవా చార్జీలు, కమీషన్లు ఆదాయంగా ఉంటుంది. వ్యవసాయ యంత్రాలు (ట్రాక్టర్లు, రోటవేటర్లు, స్ప్రెయర్లు) రైతులకు అద్దెకిచ్చి ఆదాయం పొందుతుంది. గోదాములు, నిల్వ చార్జీలు, హ్యాండ్లింగ్ ఫీజులు వస్తాయి. రైతులు సంఘంలో సభ్యులుగా చేరేటప్పుడు ఎంట్రీఫీజు, షేర్ కాపిటల్ చెల్లిస్తారు. ఇది సంఘానికి మూలధనంగా ఉంటుంది. రుణాల వడ్డీ పై 30 నుంచి 40శాతం ధాన్యం కొనుగోలు కమీషన్ 25 నుంచి 35 శాతం ఎరువులు విత్తనాలు అమ్మకాలపై పది నుంచి పదిహేను శాతం ఇతర కార్యకలాపాల నుంచి ఆదాయం వస్తుంది. వచ్చిన ఆదాయాన్ని చైర్మన్ జీతంతో పాటు సొసైటీలోపనిచేసే సిబ్బంది జీతాలు చెల్లిస్తారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసే పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలలో కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. రుణాలు వసూలు కాకపోతే సంఘం నష్టాల్లోకి వెళుతుంది. రాజకీయ జోక్యం బకాయిలు పీఏసీఎస్ కు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. అందుకే ప్రభుత్వం ఇప్పుడు పిఎసిఎస్ ను మల్టీ సర్వీస్ సెంటర్ (ఎఫ్పీఓ) మోడల్గా మారుస్తుంది.

**- అవినీతి, అక్రమాలకు ఆజ్యం**

సహకార సంఘాలకు ఎన్నికల ద్వారా సొసైటీ చైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులను ఎన్నుకుంటారు. సొసైటీలో సభ్యత్వం కలిగిన రైతులు ఓటు హక్కును వినియోగించుకుంటారు. చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులకు మినహాయించి సొసైటీ సభ్యులు (డైరెక్టర్లు)కు రిజర్వేషన్ కేటాయించి ఎన్నుకుంటారు. కాగా సొసైటీ కి వచ్చిన ఆదాయం బట్టి ప్రతినెల చైర్మన్కు 5 వేల నుంచి 15 వేలు వేతనం చెల్లిస్తారు. సొసైటీలో పనిచేసే సీఈవో, మరో ముగ్గురు సిబ్బందికి జీతాలు దాని ద్వారానే ఇస్తారు. సొసైటీలో సభ్యులుగా ఉన్న డైరెక్టర్లు తమ గ్రామ పరిధిలో ఉన్న రైతులకు యూరియా బస్తాలు విక్రయించి ఆ డబ్బులను సేకరించి సొసైటీలో జమ చేస్తారు. అలా జమా చేయని డైరెక్టర్లను విచారించి రుజువైతే వారిని పదవి నుంచి తొలగిస్తారు. కాజేసిన సొమ్మును రికవరీ చేస్తారు. ఇలా ప్రతి సొసైటీలోనూ నిబంధనను కచ్చితంగా పాటిస్తారు. ఇప్పటికే ఆయా సొసైటీలలో డబ్బులుకాజేసిన

పదవులు భర్తీ చేస్తే అధికార పార్టీకి చెందిన వారు సొసైటీలో సభ్యులుగా ఉంటారు. సొసైటీలో అవినీతి అక్రమాలకు పాల్పడిన అంతగా చర్యలు ఉండవని రైతులు భావిస్తున్నారు. దీనివల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వాపోతున్నారు.

**- జవాబుదారితనం కోల్పోతున్నారు.**

**- సంకినేని రామ్మోహన్ రావు, మాజీ చైర్మెన్ (పీఏసీఎస్ కొలనూర్)**

ప్రభుత్వం రైతు సహకార రద్దుచేసి కొత్తగా ప్రవేశపెట్టేపాలసీ వల్ల రైతులు నష్టపోతారు. సొసైటీ పై పదవి పొందిన వారు జవాబు దారి తనం కోల్పోతారు. రైతురుణాలు, రైతులకు అందే వ్యవసాయ ఆధారిత సబ్సిడీలు అందడం కష్టమవుతుంది. సహకారసంఘం బలోపేతం కాకుండా పోతుంది. మార్కెట్ కమిటీ నిర్వీర్యం అయినట్లే సహకార సంఘాలునిర్వీర్యం అవుతాయి. లాభాల్లో ఉన్న సహకార సంఘాలు నష్టాల ఊబిలోకి కూరుకుపోతాయి. రాజకీయ ప్రమేయం వల్ల ఆర్థికంగా కుంటుపడే అవకాశం ఉంటుంది. రైతుల ద్వారా ఎన్నుకున్న సొసైటీలు ఉన్నట్టయితే బాధ్యతాయుతంగా ఉంటుంది. అభివృద్ధి పథంలో నడుస్తుంది.

**- పాత పద్ధతి ద్వారానే సొసైటీలు నిర్వహించాలి**

**- కొమ్మిటి లచ్చిరెడ్డి (రైతు) ధర్మారం**

ఎన్నో ఏండ్లుగా సహకార సంఘాలకు ఎన్నికల ద్వారానే సోసిటీ కమిటీలను ఎన్నుకుంటారు. ఒక్కొక్క సొసైటీ పరిధిలో 13 మంది డైరెక్టర్లు ఉండగా అందులో పార్టీల వారీగా విడిపోయి సభ్యులున్న రైతుల ఓటు హక్కు ద్వారా డైరెక్టర్లను ఎన్నుకొని వారిలో ఒకరు చైర్మన్ గా, మరొకరు వైస్ చైర్మన్ గా నియమించబడతారు. అలా పారదర్శకంగా జరిగే సొసైటీ ఎన్నికలను రద్దుచేసి నామినేటెడ్గా పదవులను భర్తీ చేయడం సరికాదు. పాత పద్ధతిలోనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి కమిటీలను నియమించాలి.

**- కొత్త పద్ధతితో అవినీతి అక్రమాలకు చోటు**

**- గంగసాని రమణారెడ్డి రైతు కోనరావుపేట మండలం**

రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీల మాదిరిగా నామినేటెడ్ పదవులను నియమిస్తే సొసైటీలలో అవినీతి,అక్రమాలు చోటుచేసుకుంటాయి. రైతులకు చెందాల్సిన డబ్బులు సౌకర్యాలు దుర్వినియోగం అవుతాయి. తప్పులు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉండదు. పైగా అధికార పార్టీ అండదండలతో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది.

# ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

## - సీపీ గౌస్ ఆలం ఐపీఎస్ - నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఆంక్షలు - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేక ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

**- డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

కమిషనరేట్ వ్యాప్తంగా 44 ప్రాంతాల్లో (మున్సిపల్ పరిధిలో 33 చోట్ల) డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి వాహనాలను వెంటనే సీజ్ చేస్తాం. ప్రతి పాయింట్ వద్ద 8-10 మంది సిబ్బంది బ్రెత్ అనలైజర్లు, బాడీ వార్న్ కెమెరాలతో విధుల్లో ఉంటారు.

**- నిషేధిత ప్రాంతాలు**

డిసెంబర్ 31 రాత్రి కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ (LMD) కట్ట మరియు తీగల వంతెన (Cable Bridge) పైకి వెళ్లడం, అక్కడ వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధించడమైనది. ఈ ప్రాంతాల్లో నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ కొనసాగుతుంది.



**- డీజేలు... సౌండ్ పొల్యూషన్**

వేడుకల్లో డీజేల వినియోగంపై పూర్తి నిషేధం ఉంది. ధ్వని కాలుష్యానికి సంబంధించి ఫిర్యాదులు అందితే బాధ్యులపై కేసులు నమోదు చేస్తాం. బాధితులు వెంటనే డయల్ 100కు సమాచారం అందించవచ్చు.

**- బాణాసంచా నిషేధం:**

బహిరంగ ప్రదేశాల్లో టపాసులు పేల్చడం నిషిద్ధం. ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 ఐపీసీ ప్రకారం కేసులు నమోదు చేస్తాం.

**- డ్రగ్స్ పై నిఘా:**

నగర శివార్లలోని గెస్ట్ హౌస్‌లు, ఫాంహౌస్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాం. డ్రగ్స్ వాడకాన్ని గుర్తించేందుకు నార్కో టీమ్స్, శిక్షణ పొందిన జాగిలాలు (Sniffer Dogs), డ్రగ్ డిటెక్ట్ కిట్లను ఉపయోగిస్తాం. పట్టుబడిన వారిపై NDPS చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తాం.

**- మహిళా భద్రత:**


వేడుకల సమయంలో మహిళలను వేధించే ఆకతాయిల ఆట కట్టించేందుకు షీ టీమ్స్ నిరంతరం పర్యవేక్షిస్తాయి. ముఖ్య ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్ మరియు పికెట్స్ ఏర్పాటు చేస్తున్నాం."నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దు. మద్యం మత్తులో వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయకండి. పోలీసులకు సహకరించి, ప్రశాంతమైన వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకండి" అని సీపీ గౌస్ ఆలం కోరారు.

# ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు తొలగింపు దుర్మార్గం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జాతీయ ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు తొలగింపు దుర్మార్గమైన చర్య అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ, జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం ముందు చేపట్టిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగించడం ముమ్మాటికి దుర్మార్గపు చర్య అని, అధికార బలంతో పేర్లను మార్చినంత మాత్రాన ప్రజల గుండెల నుండి గాంధీని తొలగించలేరని ధ్వజమెత్తారు. మహాత్మా గాంధీ నాయకత్వం లేకుంటే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేది కాదని, అటువంటి మహనీయుడిని అవమానించడం తగదని అన్నారు.?నిరుపేద కూలీల కోసం తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నీరుగారుస్తోందని విమర్శించారు. పదేళ్ల బీజేపీ పాలనలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకమైనా తెచ్చారా? అని ప్రశ్నించారు? బీజేపీ దేశంలో మతాల వారీగా, ప్రాంతాల వారీగా ప్రజలను విభజించి పాలిస్తోందని ఆయన ఆరోపించారు? వెంటనే ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరును పునరుద్ధరించాలని, లేనిపక్షంలో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరిగి గాంధీ పేరును పెడతామని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్న సిరిసిల్ల
సోమవారం 29 డిసెంబర్ 2025 3


# ఇల్లంతకుంట మండల ప్రజా సమస్యలపై కృషి చేయాలి

**- సామాజిక ఉద్యమకారుడు సావనపెల్లి రాకేష్**

**సూర్య,ఇల్లంతకుంట**

మండల ప్రజా సమస్యలపై వాటిని పరిష్కారానికి వెంటనే మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కృషి చేయాలని సామాజిక ఉద్యమకారుడు సావనపెల్లి రాకేష్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా వున్నాయని,మిడ్ మానేర్ రాజర్వాయర్ నుండి ఒగులాపూర్ మీదుగా వెళ్లే కెనాల్ పనులు పూర్తిగా కాకపోవడంతో రోడ్డు పూర్తి గుంతలమయమై బస్‌లో ప్రయాణం చేయడానికి మహిళలు ప్రజలు భయాందోళనకు గురవుతున్నా



రని ఆవేదన వ్యక్తం చేశారు.ఇల్లంతకుంటలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో 35 గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్ జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వస్తుందని, నిరుపేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం ఆయితున్నట్లు, వారి బంగారు భవిష్యత్తును కోల్పోయే ప్రమాదంలో వున్నట్లు అన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపెల్లి సత్యనారాయణ నేటి నుండీ శీతాకాల అసెంబ్లీ సమావేశంలో మండల ప్రజా సమస్యలపై చర్చించి త్వరగా కెనాల్ పనులు పూర్తి చేసి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని,డిగ్రీ కళాశాల మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు.మండల ప్రజా సమస్యల పరిష్కారానికై అఖిల పక్షం పార్టీల నాయకులను, యువజన విద్యార్థి సంఘాల నాయకులను, ప్రజలను ఏకం చేసి ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో యువజన సంఘాల జేఏసి మండల కన్వీనర్ మామిడి విజయ్,బిజెపి రాష్ట్ర నాయకుడు మ్యాకల మల్లేశం,బిఎస్పి జిల్లా నాయకుడు ఏనుగుల లింగన్న తదితరులున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు జరిగాయి.ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జరిగాయని,ఆనాడు గాంధీ నేతృత్వంలో స్వతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు.గ్రామాలలో ప్రతి పేద ఇంటికి సంక్షేమ పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోని అందాయని అన్నారు.10 సంవత్సరాల బిజెపి పాలనలో దేశంలో కులాల మతాల ప్రాతిపదికన పాలన సాగిస్తున్నారని,పేద ప్రజల ఉపాధి కోసం ప్రారంభించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడం సిగ్గుచేటు అన్నారు.ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. నాలుగు కోట్ల ప్రజల ప్రత్యేక తెలంగాణ కాంక్ష నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు.ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు.దేశంలో గరీబీ హటావో,బ్యాంకుల జాతీయకరణ,ఉపాధి హామీ పథకం వంటి అనేక పథకాలు అమలు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,కత్తెర దేవదాస్, ఆకునూరు బాలరాజు,కామునీ వనిత,వెలుముల స్వరూప,ఆడెపు చంద్రకళ,సూర దేవరాజు,బోప్ప దేవయ్య,వెంగళ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొలనూరులో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**సూర్య కోనరావుపేట**



కొనరావుపేట మండలం లోని కొలనూరు గ్రామంలో ఆదివారం ఘనంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు.సిరిసిల్ల అయ్యప్ప దేవస్థానం గురుస్వామి రాజా విద్యాసాగర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన తాళ్లపల్లి అజయ్ గృహంలో పడిపూజ నిర్వహించగా అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు హాజరయ్యారు. అయ్యప్పకు గంధం విభూది తీరక పూలతో అభిషేకించి పడిపూజ నిర్వహించారు. వేదమంత్రాలతో అయ్యప్పను వేడుకుంటూ సుమారు మూడు గంటల పాటు అభిషేకించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రమేష్ గురు స్వాములు తాళ్లపల్లి సతీష్ గౌడ్, సుంకోజిరాజు అయ్యప్ప దీక్షపరులు హాజరయ్యారు.

## పార్టీ ఆవిర్భావ వేడుకలు

**సూర్య, ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ప్రధాన చౌరస్తా వద్ద జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం పురస్కరించుకొని పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా ఎంతోమంది మేధావులను,విద్యావంతులను,గొప్ప నాయకులను దేశ ప్రధానులు,రాష్ట్ర ముఖ్యమంత్రులుగా తయారుచేసిన పార్టీ.దేశ ఆర్థిక రంగం,రైతు సంస్కరణ చట్టాలు,విద్యా హక్కు చట్టాలు, ఉపాధి హామీ చట్టాలు,ఎన్నో ఉపాధి సంస్కరణలు దేశానికి అందించిన పార్టీ అని అన్నారు.అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును బిజేపీ మార్చడాన్ని నిరసిస్తూ బిజెపి ప్రభుత్వం,నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ మహాత్మ గాంధీ చిత్రపటాలతో కళ్ళకు నల్ల బ్రాడ్జి కట్టుకొని నిరసన తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ నాయకులు,నూతన సర్పంచులు, డైరెక్టర్లు మండల కమిటీ నాయకులు,యూత్ కమిటీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట ప్రజల తీర్పు దేశానికి ఆదర్శం

**- జేఎంఐ ప్రశంస - గంభీరావుపేటను సందర్శించిన జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ప్రతినిధుల బృందం**

**- సర్పంచ్ మల్లు గారి పద్మను జేఎంఐ గౌరవ సన్మానం**

**సూర్య గంభీరావుపేట**

డబ్బు, మద్యం, ప్రలోభాలు, ఒత్తిడిలకు బెదిరింపులకు మభ్యపెట్టడం వంటి వాటికి లొంగకుండా నిజాయితీగా నిజమైన నాయకత్వమును ఎంపిక చేసుకున్న గంభీరా వుపేట ఓటర్లు భారతదేశానికి ఆదర్శమని జేఎంఐ బృందం అభినందిం చారు. మూడు దశాబ్దాల కాలంగా ప్రజలకు సన్నిహితంగా ఉంటూ ప్రజాభిమానాన్ని చురగొని ప్రజలకు సేవలు అందించగా యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. డబ్బు లేకుండా ఎన్నికలు జరపవచ్చని గంభీరావుపేట ప్రజలు నిరూపించారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో గంభీరావుపేట ప్రజల ఓటర్ల తీర్పు చెరగని ముద్ర వేయడమే కాదు భవిష్యత్తులో ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తుందని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జెఏంఐ సభ్యులు కన్నారపు పరశురాములు,కలాలు నరేందర్,దేవరకొండ బాలకృష్ణ,కొమ్ముల సురేందర్,బుష బోయిన సురేష్, వల్లల ఐలేష్,కమలాకర్,జాలరాము రావు,చాతరాజు యాదగిరి మల్లికార్జున్ పాల్గొన్నారు.




## తురక కాశల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడండి

**- తురక కాశ నాయకులు**

**- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు వినతి**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



రాష్ట్రంలో ఎదుర్కొంటున్న తురక కాశాల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని తురక కాశ నాయకులు మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ హరీష్ రావుకు తురక కాశాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపారు. తురక కాశల సమస్యలపై, అభివృద్ధి గురించి ప్రత్యేక బడ్జెట్ గురించి అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు. హరీష్ రావు మాట్లాడుతూ తురక కాశల గురించి తప్పకుండా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు షేక్ మౌలాన, భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, సూర్యపేట వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జానీ, నకిరేకల్ నియోజక వర్గ అధ్యక్షుడు షేక్ షరీఫ్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో నూతన సర్పంచ్

**- పని తీరుతో ప్రజల అభినందన వెలువలు**

**- నూతన సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి**

**సూర్య, ముస్తాబాద్**



గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి,ఉదయాన్నే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న నూతన సర్పంచ్ పనితీరుతో గ్రామ ప్రజలు అభినందనలు వెలువనిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగుతున్న ఈ పర్యటనలో మురికి కాలువలు,వీధి దీపాలు మరియు త్రాగునీటి వంటి కనీస అవసరాలపై దృష్టి పెట్టి ఉత్తమ పరిపాలనకు నిదర్శనంగా నిలుస్తున్నారు.ఇలాంటి చొరవ వల్ల గ్రామాలు స్వచ్ఛంగా,అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయి.

## ఉచిత కంటి వైద్య శిబిరం


**సూర్య తంగళ్లపల్లి**



సారంపెల్లి గ్రామంలో సర్పంచ్ గుగ్గిల లావణ్య నరసయ్య గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ భవాని ఐ క్లినిక్ అండ్ ఆప్టికల్ సిరిసిల్ల వారి సహకారంతో గ్రామ పంచాయతీలో కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లు గుండి శారద, బుర్ర భారతవ్వ, రాధ వినయ్, ఎస్కే ఖాదర్, మానవ హక్కుల యువజన విభాగం అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండలో యూత్ నాయకుడు ఆముదాల మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు శబరిమల అయ్యప్ప ప్రసాదాన్ని అందజేసిన సాయి రెడ్డితో పాటు స్నేహితులు ఎండి అస్లాం, పిట్టల అనిల్ పాల్గొని ఆముదాల మహేందర్ రెడ్డి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అందరికీ విద్య.. అదే అంబేద్కర్ ఆశయం

**- ఎస్సీ ఎస్టీ ఇ డబ్ల్యూ ఎ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబాబు**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ సెక్రెటరీ చిట్టిబాబు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతు పీడిత వర్గాలకు చదువు అనే బ్రహ్మాస్త్రం ఇచ్చారని మన పిల్లలకు తప్పకుండ చదివించాలని కోరారు. 371 ఆర్టికల్ ద్వారా బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు రాజ్యాంగంలో రిజర్వేషన్స్ కల్పించారని అన్నారు. ప్రతి ఒక్కరు మన వర్గాలకు చదువు కోవడానికి సహకా రం అందించాలని ఆకాంక్షించారు .



గొప్ప కార్యక్రమం సంవత్సరం నుంచి సొంతంగా నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు.అంబేద్కర్ దేశానికి అందించిన అమూ ల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామా జిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్ర మం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. బహుజనులు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు అంబేద్కర్ ప్రసాదించిన రిజర్వేషన్స్ ఫలాలు అందుకుంటు స్మరణం కార్యక్రమం కొరకు రాకుండా ఇంట్లో ఉండడం చాలా బాధాకరం అన్నారు. ఇంకనూ దైర్యంగా బయటకు రాకుంటే బాంచెను కాల్మొక్కుతా అనే రోజులు మళ్లి ఎదురయ్యే రోజులు తొందరలోనే ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమం అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతల కాంతారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి కంటే అంజయ్య, సుంకర పెల్లి అశోక్, సంకె మహేష్, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, దాసరి ప్రవీణ్, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, జి శ్రీనివాస్, రాగం రమేష్, పి యువరాజ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య మేడిపల్లి**

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లను పంచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏను రమేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ ప్రగతికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తి అని అన్నారు. స్వాతంత్ర్యం నుండి సంక్షేమంవరకు




దేశ ప్రగతికి కాంగ్రెస్ పార్టీ సేవలు అనిర్వచనీయం అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మేదరి లాజర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, సర్పంచుల ఫోరం ప్రెసిడెంట్ గుగ్గిళ్ళ రమేష్, సీనియర్ నాయకులు దాసరి శంకర్, ఉరుమడ్ల నరసయ్య, మార్గం నర్సారెడ్డి,ముస్కెమ్ జలంధర్ గౌడ్, మరి పెల్లి స్వామి గౌడ్, అంకం ప్రభాకర్, చిట్యాల రాజేష్, ముస్కెమ్ క్రాంతి కుమార్ గౌడ్, ఎండి అన్వర్, డప్పు ప్రేమ్ సాగర్, సుధ బోయిన రాజేష్, జంగిలి నరేష్, కుంట శంకర్, ముస్కం నారాయణ, మధుకర్, రాజు లు పాల్గొన్నారు.

# ములరాంపుర్ లో అయ్యప్ప పడిపుజ

**- స్వామివారికి పంచామృత అభిషేకాలు**

**- భజన సంకీర్తనలు,వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు**

**- ప్రత్యేక పుజలు నిర్వహించిన భక్తులు**



**సూర్య ఇబ్రహింపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోనీ ములరాంపుర్ గ్రామంలో అదివారం అయ్యప్పస్వామి పడిపుజ గంట స్వామి మహజన్ శ్రీకాంత్,మహజన్ నరేంధర్ ల స్వగృహంలో పడిపుజను చేసుకోగ బైసా అయ్యప్ప స్వామి అలయ వ్యవస్థపకులు ప్రధాన అర్చకులు మంత్రి సాయినాథ్ గురుస్వామి, కరకముములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు. 18 మెట్లలకు ప్రత్యేక పుజలు చేసీ కర్పూరం వెలిగించారు. అర్చకులు సాయినాథ్ గురుస్వామి హారతి నృత్యం భక్తులను అలరించింది .అనతరం గురుస్వాములకు సన్మాణం జరిగింది. ఈకార్యక్రమంలో మెట్ పల్లి అలయకార్యనిర్వహహణ అధ్యక్షుడు గంగుల వివేక్,అలయకమిటి అధ్యక్షుడు దోమ్మటి ప్రవిణ్,గురు స్వాములు ఎలిగేటీ రమేష్,అయ్యప్ప స్వామి అలయకమిటి ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, చింత లవకుమార్,బండారి మారుతి,నల్లపు బుచ్చన్న,నల్లపు రవి, హరిహర ఈవెంట్స్ నరేష్ గురు స్వామి,మహజన్ వెంకటేశ్,మహజన్ జిథేందర్ ,గోపు శేఖర్, పుప్పాల శంకర్, సర్పంచ్ కానుగంటీ లాస్య,నాయకులు కానుగంటీ శేఖర్, గంగమాత దేవలయకమిటీ చైర్మన్ నాచుపెల్లి రాజ్ కుమార్, అరె రమేష్, పల్లె రమేష్,ద్యావరశేట్టి శివనంధం మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ ను వీక్షించిన భాజపా నాయకులు

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలోని సిరికొండ గ్రామంలోని మున్నూరు కాపు సంఘం లో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని భాజపా నాయకులు వీక్షించినట్లు బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడి పల్లి గోపాల్ రెడ్డి తెలిపారు.ప్రధాన మంత్రి మన్ కీ బాత్ బాత్ 129 వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మి నర్సయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథులుగా పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. బిజెపి నాయకులు వీక్షించేలా ఎల్ ఈ డి స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఈ సంవత్సరంలో భారత్ ఎన్నో విజయాలను సాధించిందని, ఆపరేషన్ సిందూర్ ప్రతీ భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని , దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదని లేదని స్పష్టం చేసినట్టు తెలిపారు. మహా కుంభమేళాకు కోట్లాది మంది తరలిరావడంతో ప్రపంచం ఆశ్చర్యపోయిందని తెలిపారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోబీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,సర్పంచులు ధర్మ పురి స్వప్న - జలంధర్, మల్యాల రమేష్, చిందం సుధాకర్ ,గుంటుక మనోహర్, నరెడ్ల రవి,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, కోపరేటివ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ మోతె గంగారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ, బిజెపి సీనియర్ బద్రి సత్యం,ఎడమల వినోద్ రెడ్డి,బండ అంజయ్య,పెంట నరసయ్య,తెడ్డు గంగాధర్,వడ్డాటి సునీల్,కాసోజీ ప్రతాప్,కథలాపూర్ మహేష్,ఆరే శివ,ప్రసాద్,జలపతి రెడ్డి,ఎస్ ఎర్రెడ్డి, ప్రమోద్, వీరేందర్, మహేష్, సాయి రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**సూర్య మల్యాల**



మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలోని వార్డు సభ్యులు బెక్కం రాజ గంగయ్య చిర్ర మనోహర్ ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే సత్యం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు దండు ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి ఆంజనేయులు నారాయణ సురేష్ రమేష్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

# కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

**సూర్య జగిత్యాల అర్బన్**



కన్న తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు,కోడళ్లకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు విశ్వనాథము, హన్మంతరెడ్డి, ప్రకాష్ రావు,కరుణ తదితరులు కౌన్సిలింగ్ ఇవ్వడ ంతో పరిష్కారమయ్యాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ కౌన్సెలింగ్ కేంద్రంకు జిల్లాలోని జగిత్యాల పట్టణం,ధర్మపురి,వెల్క టూర్, కొడిమ్యాల్ ,మేడిపల్లి ,రాయికల్ మండలాలకు చెందిన కొడుకులు,కోడళ్లను వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదుపై పిలిపించారు. వారికి కౌన్సెలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషించడం తో పాటు బాగోగులు చూసు కుంటామని సమ్మతించి ఒప్పందం పత్రం రాసిచ్చారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


**సూర్య మల్యాల**



మల్యాల మండలం లంబాడి పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వార్డ్ సభ్యులు కట్కూరి కరుణాకర్ తండ్రి లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ:10 వేల ఆర్థిక సహాయం అందజేశారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి బత్తిని శ్రీనివాస్ గౌడ్ దారం ఆదిరెడ్డి ముత్యం శంకర్ గౌడ్ ముత్యాల నరసింహారెడ్డి మరాటి సత్తయ్య నేరెళ్ల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేవ జిల్లా అధ్యక్షుడు నియామకం

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన చిన్న మాధవ్ గోపి రాజ్ ను గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేవ జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర కోఆర్డినేటర్ కమల్ గౌడ్ ద్వారా ఆదివారం రోజు నియమి ంచారు. ఈ సందర్భంగా గోపి రాజ్ మాట్లాడుతూ తన నియామకంపై కృషిచేసిన జోగినిపల్లి సంతోష్ కుమార్, రాఘవ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రహీం, శ్రీపతి సంజీవులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 29 డిసెంబర్ 2025 

## మహిళ ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు

**సూర్య-గోదావరిఖని:**
ట్రాఫిక్ నియమాలను అమలు చేయడం, నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడమే కాదు రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు వారి ప్రాణాలను సైతం కాపాడడంలో కూడా ట్రాఫిక్ పోలీసులు ముందుంటారని మరో మారు నిరూపించారు రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు. వివరాల్లోకి వెళితే ఆదివారం పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు.



సంఘటన సమయంలో అక్కడే ఉన్న రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు వెంటనే స్పందించి తీవ్రంగా గాయపడిన మహిళను స్థానికుల సహాయంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే ప్రమాదానికి కారణమైన కారును, ఆ కారు డ్రైవర్‌ను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. విధుల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మానవత్వాన్ని చాటుతూ ఇన్‌స్పెక్టర్ చూపిన చొరవను స్థానికులు అభినందించారు. ఈ ఘటనతో ట్రాఫిక్ పోలీసులు ప్రజల భద్రతతో పాటు ప్రాణరక్షణలోనూ ముందుంటారనే నమ్మకం ప్రజల్లో మరింతగా బలపడిందని చెప్పుకోవచ్చు.

## రత్నాపూర్‌లో పోచమ్మ, బొడ్రాయి, దేవాలయాలలో నూతన సర్పంచ్ పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని పలు పోచమ్మ దేవాలయాలు వద్ద ఆదివారం నూతనంగా గెలుపొందిన సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు పూజలు నిర్వహించారు.రత్నాపూర్ లోని బొడ్రయి,రాంనగర్‌లోనిబొడ్రాయి వద్ద పూజ నిర్వహించి, నూతన వస్త్రాలను అలంకరించడం జరిగింది. రత్నాపూర్ పోచమ్మ దేవాలయం వద్ద, సంజీవనగర్ పోచమ్మ దేవాలయం వద్ద,రాంనగర్ లోని పోచమ్మ దేవాలయం వద్ద కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. గ్రామాన్ని చల్లగా చూడాలని కోరుకోవడం జరిగింది. గ్రామ అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య ఆధ్వర్యంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డితోపాటు పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. దేశ ప్రజలకు కూడు,గూడు, నీడ కోసం గుర్తించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి మునీర్, ప్యాక్స్ మాజీ చైర్మన్ చదువు రామచంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సర్పంచులు రేకుల జ్యోతి రఘు, జిన్నా రామచంద్ర రెడ్డి, ఆకుల శ్రీనివాస్, మిట్టపల్లి కొమురయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు,మాజీ సర్పంచులు మాదాసి సతీష్,ఓరుగంటి కొమురయ్య, అటికం శంకరయ్య గౌడ్  గౌడ్,ఉపసర్పంచులు గోలి సుధాకర్, మేడి అశోక్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, నాయకులు బాల శివప్రసాద్, రానవేణ రామస్వామి,తాండ్ర గోవర్ధన్, జంగిలి రాజేష్, చీర ఓదెలు,ఆవుల రామన్న, నోముల శ్రీనివాస్, ముష్కె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర వహించాలి

**- రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర వహించాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రోజున రామగిరి మండలం జల్లారం గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన తాండ్ర (జుల)యమునా శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి హైదరాబాదులోని సచివాలయంలో  శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులే నేడు నూతన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రతి సర్పంచ్ తమ వంతుగా కీలకపాత్ర వహించి అభివృద్ధి ధ్యేయంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాదవేన రమేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోనేటి సత్యనారాయణ రామగిరి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుంజపడుగు అరుణ్ కుమార్, సీనియర్ కార్యకర్త చిగురు నరసయ్య ,కట్ట శ్యామ్, గట్టు సునీల్ గౌడ్, జూల సాగర్,చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యలను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తన నివాసంలో శాలువాలతో సన్మానించారు. వెన్నంపల్లి గ్రామానికి చెందిన 8 వార్డు సభ్యులు ఈర్ల శ్యామల ప్రవీణ్,12 వ వార్డు సభ్యులు ఈర్ల కోమలతలను సన్మానించి అభినందించారు. గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వెన్నంపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం పెద్దపల్లి మండల అధ్యక్షులుగా తలారి స్వప్నసాగర్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఉప సర్పంచ్‌ల ఫోరం పెద్దపల్లి మండల అధ్యక్షులుగా తలారి స్వప్నసాగర్ (అందుగులపల్లి) రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవాధ్యక్షులుగా గుమ్మడి సోని విజయ్ (రాగినేడు), ఉపాధ్యక్షులుగా గున్నాల రాములు (కనగర్తి), అశోక్ (మూలసాల), గుర్రం శ్రీధర్ (మారేడుగొండ), వంగ అనిల్ (భోజన్నపేట), పాలేటి వెంకటేష్ (గౌరెడ్డిపేట), ప్రధాన కార్యదర్శులుగా గాజుల ప్రవీణ్ కుమార్ (కాపులపల్లి), కొండ శ్రవణ్ కుమార్ (రంగాపూర్), సిరాలపు శ్రీనివాస్ (కొత్తపల్లి),  కార్యదర్శులుగా మిట్టపల్లి వెంకటేష్ (పెద్దబొంకూర్) సుద్దాల స్రవంతి వెంకటేష్ (అప్పన్నపేట) బీటి అశోక్ (కుర్మపల్లి), తొగరి రాజేశం (గుర్రంపల్లి), సంయుక్త కార్యదర్శులుగా పర్స లక్ష్మి (పెద్దకాల్వల), బోయిని ఓదెలు (గోపయ్యపల్లి), కోశాధికారిగా పంబాల రాజు (బొంపల్లి), సహాయ కార్యదర్శిగా కలవేని అనూష (ముత్తారం), మడుపు జయలక్ష్మి (రాంపల్లి) లను ఎన్నుకున్నారు.

## వరిలో మొగి పురుగు నివారణకు బెయర్ కంపెనీ కోట గుళికలు

**- బేయర్ కంపెనీ రీజినల్ మేనేజర్ విక్రమ్ రెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



బేర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పెస్టిసైడ్స్ డిస్ట్రిబ్యూటర్లకు ఆర్గనైజర్లకు రైతులకు కెమికల్ వాడడం గురించి కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి బేర్ కంపెనీ మేనేజర్ ఆర్ ఎం విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ వరిలో రైతులకు అధిక దిగుబడులు వచ్చేలా వివిధ సూచనలు సలహాలు ఇస్తూ పురుగు మందుల వాడకాలు సరైన టైంలో ఎలా వాడాలో తెలిపారు అలాగే ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులలో వరిలో మోగిపురుగు ఉల్లికోడు ఉధృతంగా ఉన్న కారణంగా బేయర్ కంపెనీ నుండి నూతనంగా బికోట అనే గుళికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ హనుమాన్ అగ్రోస్ మహేష్, బేర్ కంపెనీ రీజినల్ మేనేజర్ విక్రమ్ రెడ్డి, బేయర్ టెరిటరీ మేనేజర్ భార్గవ్, వివిధ కంపెనీలకు చెందిన ఆర్గనైజర్లు, పెస్టిసైడ్స్ యజమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు నాణ్యతపై వ్యాసరచన పోటీలో ఏరియాలో పలువురికి బహుమతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో క్వాలిటీ అస్యూ రెన్సు వీక్-2025 సందర్భంగా సింగరే ణిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గు నాణ్యతపై రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంటులు, సిహెచ్పిల ఉద్యోగులకు పలు బహుమతులు వచ్చాయి. వ్యాసరచన & స్లోగన్స్ పోటీలలో మంచి అవగాహనతో అద్భుతమైన వ్యాసం రాసి వ్యాసరచనలో మొదటి, రెండవ స్థానాలు, స్లోగన్స్ లో రెండవ స్థానంలో నిలిచి సింగరేణి ఆర్జీ-3 ఏరియా క్వాలిటి మేనేజ్మెంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ చే ప్రసంశలు పొందారు. రామగుండం ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర.సుధాకరరావు దంపతులచే బహుమతులు అందుకున్నారు. ఓసీపీ-1 ఉద్యోగులు బదిలీ వర్కర్ మేక వేదప్రియ, జూనియర్ ఓ.రామ కృష్ణ, జనరల్ అసిస్టెంట్ కొలిపాకప్రవళికకు పలువురు అభినందనలు తెలిపారు.

## ఈత చెట్టు మీద నుండి గీతా కార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కెక్కర్ల సారయ్య గౌడ్ ఆదివారం ప్రమాదవశాత్తు ఈత చెట్టు మీద నుండి జారీపడ్డాడు. తెల్లకల్లు గీయడానికి ఈత చెట్టు ఎక్కగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద వశాత్తు జారి కింద పడటంతో చెయ్యి విరిగింది. అదేవిధంగా తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు అక్కడికి చేరుకున్నారు. గౌడ కులస్తులు, పోలీసులు కలిసి ఆయనను చికిత్స నిమిత్తం పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వలస కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన 'చిలువేరు'

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీకాలనీలో నివాసం ఉంటున్న  వలస కార్మికులకు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు చిలువేరు స్వామి తన స్వంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ...జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం,సాయంత్రం వేళల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, దీంతో వలస కార్మికులు సరైన వసతులు లేక చలికి తట్టుకోలేక  బయటకు రావాలంటేనే భయపడుతున్నారన్నారు. గత నాలుగు సంవత్సరముల నుండి చలికాలం వలస కార్మికులకు 30 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళ రాములు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజల సంక్షేమంకు ప్రభుత్వం కృషి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- ముదిరాజ్ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సత్కారం**



**సూర్య, వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో శ్రీ పెద్దమ్మ తల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో నూతనంగా ఎన్నికయిన ముదిరాజ్ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఆత్మీయ సన్మానం చేశారు. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం ఒక బలం బలగం అని చాటిచెప్పారు. ముదిరాజ్ ల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు.జిల్లా కేంద్రంలో జ్యోతి రావు పులే,సావిత్రి బాపులే విగ్రహాలను ఏర్పాటు చేశామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ లపై ఉన్న ప్రేమతో వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వడం జరిగిందన్నారు.గ్రామాల్లో అందరి ప్రేమను పొందుతూ ముందుకు పోవాలనీ సూచించారు.మన కులంతో పాటు అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని, ఒక బీసీ బిడ్డకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తారని అన దానికి నిదర్శనం వేములవాడ నియోజకవర్గ మన్నారు.రాజన్న సిరిసిల్లలో సుమారు 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని, గెలిచిన సర్పంచులు,ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు.అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనీ, ప్రతి నిత్యం ప్రజల మధ్య ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయా లన్నారు.రానున్న రోజుల్లో ఇంకా రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, రాజీవ్ గాంధీ నేరుగా ఢిల్లీ నుండి పల్లెలకు నిధు లు వచ్చేలా చేశారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. బీసీ బిడ్డగా నేను మీకు అండగా ఉంటానని, గ్రామాల్లో అభివృద్ధి పనులు కోసం తగిన తోడుపాటు అందిస్తానని స్పష్టం చేశారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, బిల్లులను రెండు సభల్లో ప్రవేశపెట్టి ఆమోదం పొందడం జరిగిందన్నారు.దానిలో భాగస్వామ్యం కావడం నా అదృష్టం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు.

# గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కీలకం

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**




**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ జిల్లా ఓసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరీంనగర్ కమాన్ రోడ్డులోని శుభమంగళం ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర అత్యంత కీలకమని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టాల్సిన బాధ్యత గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌దేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన నరేందర్ రెడ్డి, గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కన్న కృష్ణ, రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి, రెడ్డి జేఏసీ రాష్ట్ర నాయకులు పెండ్యాల రామ్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి, ఆర్‌బివిఆర్ కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, పింగిలి రవీందర్ రెడ్డి, రెడ్డి జేఏసీ అధ్యక్షులు జున్నుతుల రాజిరెడ్డి, రెడ్డి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, గౌరవాధ్యక్షులు కాంతాల సత్యనారాయణ రెడ్డి, ఏనుగు చొక్కా రెడ్డి, గోగురు బాపురెడ్డి, ధ్యావ భాస్కర్ రెడ్డి, సమ్మిరెడ్డి, కోస్నా వేణుగోపాల్ రెడ్డి, భూపెల్లి రాఘవరెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, కాసర్ల మధుకర్ రెడ్డి, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి, బేతి రాజిరెడ్డి, కర్ర అశోక్ రెడ్డి, కాటం సంపత్ రెడ్డి, కొండల్ రెడ్డి, పుల్లారెడ్డి, కంట శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ లోనిసన్ షైన్ హాస్పిటల్ ఆదరణ సేవా సమితి NGOS వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని జ్యోతి నగర్ లోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్ ఆవరణలో ఆదరణ సేవా సమితి, సన్ షైన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన BMI/HB/BP/GRBS/ECG పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో సన్ షైన్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ టి. సురేష్ కుమార్, డాక్టర్ దివ్య రెడ్డి, డాక్టర్ నిఖిల రెడ్డి, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ అంజుమ్‌లు వైద్యులు, ఎస్సార్ ప్రైమ్ స్కూల్ జోనల్ ఇంచార్జి శశిధర్, ప్రధానోపాధ్యాయురాలుకొండ నాగప్రణవి ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని రవి మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సన్ షైన్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని ఆద రణ సేవా సమితి వారు గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ జ్యోతి నగర్ ప్రాంతంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని మమ్మల్ని కోరడంతో మేము మా హాస్పిటల్ పక్షాన ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. చలి ఎక్కువగా ఉన్న కారణంగా ఈసీజీ ని ఉచితంగా అందిస్తూ ఉచితంగా మందులను అందించినాము ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదరణ సేవా సమితి వారు చేస్తున్న టువంటి కార్యక్ర మాలను సీఈఓ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు కర్రె పావని రవి మాట్లాడుతూ ఆదరణ సేవా సమితి ద్వారా జ్యోతినగర్ వాసు లకు వైద్య శిబిరం నిర్వహించాలి అని కోరగానే సన్ షైన్ యాజమాన్యం అంగీకరించి ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ చేయడం చాలా సంతోషం అని వారు మా సంస్థ ద్వారా గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహి ంచాము భవిష్యత్తులో కుడ మేము ప్రజల మద్దతుతో మరిన్ని సేవలు అలాగే డివిజన్ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో కూడ మా సంస్థ ముందు ఉంటుందని ఈరోజు సుమారు 500 మంది ఈ కార్య క్రమం ద్వారా వైద్య సేవలను అందిపుచ్చుకున్నారు వారు అన్నారు.



## నూతన సర్పంచును సన్మానించిన సుందరం ఫౌండేషన్ సభ్యులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీరావును ఆదివారం కమాన్ పూర్ మండలానికి చెందిన సుందరం ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ, సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపీటీసీగా, సర్పంచ్‌గా మరోసారి సర్పంచ్ గా గెలవడం ప్రజలలో వారికి ఉన్న పట్టుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్ర శేఖర్, దండే తిరుపతి, కుక్క వరప్రసాద్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు నూరిన్ ఎంపిక



**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణానికి చెందిన మహ్మద్ నూరిన్ జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైంది. ఈనెల 25న వనపర్తిలో జరిగిన అండర్ 14 హాకీ పోటీలలో పాల్గొన్న నూరిన్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. జనవరి 2న మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్‌లో జరిగే జాతీయస్థాయి అండర్ 14 బాలికల హాకీ పోటీలలో పాల్గొంటుంది. నూరిన్ ఎంపిక పట్ల మాంటిసోరి హైస్కూల్ హెచ్ఎం గీతా షాజు హర్షం వ్యక్తం చేసింది.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చరిత్ర, ప్రజా సేవలో చేసిన పాత్రను ఆయన వివరించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమన్నను దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే



**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యేకి అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట పర్యవేక్షకులు రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ కుమార్,నరాల రాజు,ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 రాత్రి రోజున స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**- రాత్రి సమయంలో డ్యామ్ మీదకి అనుమతి నిషేధం**

**- ఎల్ఎండి కాలనీ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్**

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు డిసెంబర్ 31 సందర్భంగా ప్రజలు శాంతి భద్రతలకు ఎలాంటివిఘాతం కలగకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎల్ఎండి కాలనీ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామాల్లో ఎలాంటి సౌండ్ సిస్టం డీజే లు అనుమతి లేకుండా పెడితే కఠిన చర్యలు తప్పవు, యువత అనవసరంగా రోడ్లమీద తిరిగితే కేసుల పాలవుతారు. అలాగే ఎల్ఎండి డ్యాం కట్టపైకి రాత్రిపూట అనుమతి లేదు ఎవరు కూడా వేడుకల కోసం డ్యాం కట్టపైకి రాకూడదు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించబడును. వాహనా దారులు అప్రమత్తంగా ఉండాలిమద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.

## గోపాల్ రావు పేటలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**- గ్రామ శాఖ అధ్యక్షులు రేణిగుంట బాపురాజ్ ఆధ్వర్యంలో...**

**సూర్య, రామడుగు**



భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ వ్యవస్థాపక దినోత్సవం ను పురస్కరించుకొని రామడుగు మండలం గోపాల్‌రావు పేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేణికుంట బాపూరాజు ఆధ్వర్యంలో పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రేణుకుంట బాపూరాజ్ మార్కెట్ వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి, మోరభద్రేశం రాజిరెడ్డి, గంగయ్య మల్లారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, కళ్యాణ్ సంజయ్, అంజయ్య, ముకుందరెడ్డి కిట్టు, రాజారాం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రచయితలు, మేధావుల కలయికతో
# సాంస్కృతిక కేంద్రంగా వెలుగొందుతున్న కఫీసో

సూర్య కరీంనగర్

కవులు, కళాకారులు, రచయితలు, మేధావుల కలయికతో కఫీసో సాంస్కృతిక కేంద్రంగా వెలుగొందుతుండం అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అన్నారు. మరో ఏడాదిలో స్వర్ణోత్సవాలు జరుపుకోబోతున్న కరీంనగర్ ఫిలిం సొసైటీ ప్రస్థానం చారిత్రక విశేషమైనదాని, అందుకు సభ్యులు చేస్తున్న కృషి గొప్పదని పేర్కొన్నారు. చిన్న చిత్రాలను ప్రోత్స హించేందుకు చిన్నితర కార్యక్రమాన్ని తీసు కోవడం ముదావహమని అన్నారు. అనంతరం మాట్లాడిన సీనియర్ పాత్రికేయులు పి.ఎస్. రవీంద్ర కపీసో వినూత్న కార్యక్రమాలతో ముందుకు సాగడం, గత 48 ఎండ్ల క్రితం అధ్యక్షుడిగా ఉన్న అంపశయ్య నవీన్ నుండి ఇప్పుడు అధ్యక్షుడిగా కొనసాగుతున్న రవిచంద్ర వరకు అందరూ సమిష్టి కృషితో కృషి చేయడం వల్లే ఈ స్థాయికి ఎదిగిందని అన్నారు. ఈ సందర్భంగా వరాల మహేశ్, గాజోజు నాగభూషణం, సయ్యద్ ముజఫర్, కోలా రామ చంద్ర రెడ్డి తదితరులు ప్రసం గించగా, కార్యదర్శి లక్ష్మి గౌతమ్ వందన సమర్పణ చేశారు. అనం తరం 2026 సంవత్సరానికి గాను




కరీంనగర్ ఫిలిం సొసైటీ నూతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులు గా ఎనిమిదవసారి పొన్నం రవిచంద్ర, కార్యదర్శిగా లక్ష్మీ గౌతమ్, ఏకగ్రీవం గా ఎన్నిక అయ్యారు. కోశాధికారిగా చెన్నా అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా కోల రామచం ద్రారెడ్డి సయ్యద్ ముజాఫర్, జాయింట్ సెక్ర టరీగా మాడిశెట్టి గోపాల్ కొమరవెల్లి వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా అన్నవరం దేవేందర్, గాజోజు నాగభూషణం, రాచకొండ చక్రధర్ రావు, కందుకూరి అంజయ్య, తొడుపునూరు దశరథం, మునిపల్లి ఫణిత, తంగెడ అశోక్ రావు, సదాశ్రీ, నార్ల చంద్రమౌళి, చింత సురేష్, కేవస్. అనంతచార్య, యాగండ్ల అనిల్ కుమార్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, రుద్ర శంకర య్య, కంజర్ల రేణుక లు ఎన్నికవ్వగా, ఈసంస్థకు గౌరవ అధ్యక్షురాలిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, గౌరవసలహాదారులుగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, జి.వి. శ్యాంప్రసాద్ లాల్, వరాల మహేష్ ఉన్నారు. ఈ ఎన్నికను కఫిసో సలహాదారులు నారదాసు లక్ష్మణరావు, వరాల మహేష్, పి.ఎస్.రవీంద్రలు నిర్వహించారు.



## గాంధీ చిత్రపటాలతో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నిరసన

సూర్య కరీంనగర్



జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడంపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం దుబ్బపల్లెలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ నరేం దర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం పరితపించిన మహాత్మా గాంధీ పేరుతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నిందని ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం సిగ్గుచేటని మండిప డ్డారు.ఈ కార్యక్రమంలో చర్లభుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి,చామనపల్లి సర్పంచ్ బోగోని ఐలయ్య,ఫకీర్ పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మణ్, ఉపసర్పంచులు అలువాల శ్రీకాంత్,బరిమద్దుల మధు,నాయకులు జగ్గాని కనుకయ్య, బుర్ర గంగయ్య,దీకొండ గంగయ్య,గాదె శ్రీకాంత్ రెడ్డి,వార్డు సభ్యులు ప్రేమలత, విజయలక్ష్మి,ప్రశాంత్,అనిత గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సుకు కరీంనగర్ ప్రతినిధి బృందం

సూర్య కరీంనగర్




జనగాం జిల్లా కేంద్రం లో డిసెంబర్ 28న జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడ రేషన్ రాష్ట్ర స్థాయి విద్యా సదస్సుకు కరీంనగర్ జిల్లా ప్రతినిధి బృందం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల.కుమార్,ఎంజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ కుమా ర్ బొజ్జ,జిల్లా అధ్యక్షులు శ్వేత,టిప్రిస్ రాష్ట్ర కార్యదర్శి రూపేందర్ కౌర్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓల్లాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా షరీఫ్,జిల్లా కార్యదర్శి సంధ్యారాణి,మానకొండూరు మండల అధ్యక్షులు లకన్ బాబు,యుటిఎఫ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావు దేశ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి పంచాయతీరాజ్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ విద్యారంగ బలో పేతం కోసం ఉపాధ్యాయుల నియామకాలు, ట్రాన్స్ఫర్లు ప్రమోషన్లు,పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. ప్రధాన వక్తలుగా స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీలు నర్సిరెడ్డి,నాగేశ్వర్ మరియు హాజరై ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం పలు సలహాలు సూచనలు అందించారు.

## జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

సూర్య కరీంనగర్



జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవి ర్భావ దినోత్స వాన్ని పురస్కరిం చుకుని కరీం నగర్ డిసిసి కార్యాల యంలో ఘనంగా వేడుక లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీనే దేశ అభి వృద్ధికి బాటలు వేసిందన్నారు. నెహ్రూ దార్శనికతతో పంచవర్ష ప్రణాళిక లు, పరిశ్రమలు, ప్రాజెక్టులు, ఆహార భద్రత వంటి రంగాల్లో కాంగ్రెస్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సహకార సంఘాలను రాజకీయాలకు బలి చేయొద్దు

**- ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఎన్నుకోవాలి**

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీమల్ల మేఘరాజు**

సూర్య గంగాధర



తెలంగాణ రాష్ట్రంలో రైతు సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించి పాలకవర్గాలను ఎన్నుకొని మరింత పటిష్టం చేయాలని బిఆర్ఎస్ నాయ కుడు, సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీమల్ల మేఘరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు రాజకీయ నాయకులను నామినేటెడ్ పోస్టుల తో పదవులను కట్టబెట్టాలని చూడడం సరైనది కాదన్నారు. రైతు సహకార బలోపేతం సభ్యులన్ను చేయాల్సింది పోయి రాజకీయ నాయకులతో నామినేటెడ్ చేస్తే సంఘాలు కలుషితమైపోతాయన్నారు. సంవత్సరం కాలంగా సింగిల్ విండోలకు ఎన్నికలు నిర్వహిం చకుండా సంఘాలకు ఎన్నికలు పెడితే ఓడి పోతామనే భయంతో నామినేట్ చేయాలని నిర్ణయించడం పట్ల విమర్శించారు. అన్ని వ్యవస్థలను రాజకీయ పార్టీల కనుసైగల్లో ఉంచుకోవాలని చూడడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయ డమేనని ధ్వజమెత్తారు. సహకార సంఘాలకు ఎన్నికల ద్వారానే కమిటీలు వేయాలని అప్పుడే సంఘాలు మరింత పటిష్టంగా పనిచేస్తాయని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే గంగులను కలిసిన రేణుకుంట సర్పంచ్

సూర్య తిమ్మాపూర్



తిమ్మాపూర్ మం డలం రేణిగుంట గ్రామ సర్పంచిగా గెలుపొందిన ఎలుక ఆంజనే యులు వారి పాలకవర్గ సభ్యులతో కలిసి ఆదివారం మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ను వారి నివాసంలో మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎలుక ఆంజనేయులు అభినందిం చిన ఎమ్మెల్యే గంగుల వారికి శాలువా కప్పి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా.. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా క్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని ఎలుక ఆంజనేయులుకు మరియు వారి పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే గంగుల సూచించారు.

## 2వ డివిజన్ కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు

సూర్య కరీంనగర్



2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచా ర్జ్ కోలగాని అనిల్ ఆహ్వానం మేరకు తీగలగుట్టపల్లిలోని రెండవ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ పార్టీ జెండా ఆవిష్కరించడం, డివి జన్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆకారపు భాస్కర్ రెడ్డి,కాశెట్టి శ్రీనివాస్, మూల రవీందర్ రెడ్డి, మూల కృష్ణారెడ్డి, జంగాపల్లి మల్లయ్య, కర్ర రవీందర్ రెడ్డి, కొండ చంద్రయ్య, దాసరి మహేందర్, ఆకుల శేషయ్య, వెంకటరమణ, అమీర్, మనోజ్, అనిల్, శరత్చంద్ర, వంశీ, శ్రీకాంత్, సాయి, సంపత్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 45వ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**- మహమ్మద్ అజీమ్**

సూర్య కరీంనగర్



కరీంనగర్ నగ రంలోని 45వ డివి జన్లో నెల కొన్న మౌలిక వసతుల సమ స్యలను వెంటనే పరిష్కరించాలని యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కోరారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధిదీపాల కోసం ప్రత్యేక నిధులు కేటాయిం చాలని వినతిపత్రం సమర్పించారు.డ్రైనేజీ సరిగా లేక వర్షాకాలంలో మురుగునీరు ఇళ్లలోకి చేరుతోందని, రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది లు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై చైర్మన్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వికలాంగుడు ఓదెల నరేష్ సేవలు అమోఘం

సూర్య కొత్తపల్లి



వికలాంగుడు ఓదెల నరేష్ సేవలు అమోఘమని మహిళా కాంగ్రెస్ కరీం నగర్ నగర అధ్యక్షురాలు ఎన్నం రజిత వారికి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఎంతో గాను నాటి నుండి నేటి వరకు ప్రజాసేవ చేస్తూ ముందుకు వెళుతూ సామాజిక స్ఫూర్తిగా నరేష్ నిలుస్తున్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజుల సమ్మక్క బూర్ల అంజలి మాధవి జ్యోతి సత్యలక్ష్మి మమత మంజుల విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల విజయమే కాంగ్రెస్ పార్టీ బలానికి నిదర్శనం

**- స్థానికంగా ఉనికిని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ**
**- పార్లమెంటు ఎన్నికలలో ఓటమిని ముందే ఊహించిన బీఆర్ఎస్ శ్రేణులు**
**- ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల ముందు ఉంచాలి**
**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**సూర్య ధర్మపురి:** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థుల విజయమే కాంగ్రెస్ పార్టీ బలానికి నిదర్శనమని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు డీసీసీ అధ్యక్షుడు నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావ్‌లు పాల్గొన్నారు. ముందుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి పటేల్ విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవమును పురస్కరించుకొని నంది చౌకు వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసారు. అంబేద్కర్ చౌక్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఫంక్షన్ హాల్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70 శాతం పైగా సర్పంచ్ సీట్లు గెలుచుకొని మరోసారి ప్రజల విశ్వాసాన్ని పొందిందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. స్థానిక ఎన్నికల తర్వాత రాజకీయంగా ఉనికే కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసహనంతో, విచక్షణ రాహిత్యంగా మాట్లాడు తున్నారని విమర్శించారు. ముఖ్యంగా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరిస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాలు మాట్లాడితే తట్టుకునే స్థితిలో బీఆర్ఎస్ లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిని ముందే ఊహించిన బీఆర్ఎస్ నాయకత్వం, పోలింగ్ రోజు బీజేపీకి ఓటేయాలని పరోక్షంగా ప్రచారం చేసిందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్లించడం ద్వారా దళిత, గిరిజన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ నిధుల మళ్లింపుపై త్వరలో తాను ఆ శాఖ మంత్రిగా సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. సర్పంచ్‌లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సర్పంచ్‌ల విజయమే కాంగ్రెస్ పార్టీ బలానికి నిదర్శనమని, రాబోయే ఎన్నికల్లో మరింత ఘన విజయాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలు మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ సర్పంచులు ఉపసర్పంచులు, వార్డ్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- సిరిసిల్లలో ఘనంగా కాంగ్రెస్ 140వ ఆవిర్భావ వేడుకలు**



**సూర్య రాజన్న సిరిసిల్ల** పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం కొనసాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారంరాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత జాతీయ కాంగ్రెస్ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మరియు ఇతర ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ ప్రజలకు అండగా ఉండేందుకు 140 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. గాంధీజీ నాయకత్వంలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ వంటి మహనీయులు ప్రధానులుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు.గ్రామంలోని ప్రతి పేద ఇంటికి సంక్షేమ పథకాలు అందాయంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. గరీబీ హటావో, బ్యాంకుల జాతీయకరణ, ఉపాధి హామీ పథకం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని వివరించారు.గడిచిన పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో కులమతాల ప్రాతిపదికన విభజన రాజకీయాలు సాగుతున్నాయని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పథకాల పేర్లను తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "పేరు తొలగించినంత మాత్రాన ప్రజల హృదయాల నుండి గాంధీని దూరం చేయలేరని వ్యాఖ్యానించారు.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల దశాబ్దాల కల అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సలహాలు, సూచనలతో ప్రజా ప్రభుత్వం అద్భుతంగా ముందుకు సాగుతోందని తెలిపారు.ఎక్కడ అన్యాయం జరిగినా కాంగ్రెస్ పార్టీ బాధితులకు అండగా ఉంటుందని, పేద ప్రజల అభ్యున్నతి కోసం పార్టీ జెండా ఎప్పుడూ రెపరెపలాడుతుందని నాయకులు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు కటకం మృత్యుంజయం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాముని వనితలతో పాటు జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**- భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా చూడాలి**
**- నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలి**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ పనులు మరింత వేగవంతంగా చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.ఆదివారం సాయంత్రం ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజన్న ఆలయం విస్తరణ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు.వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా, దర్శన సౌకర్యాలు, మౌలిక వసతులు పకడ్బందీగా కల్పించాలని సూచించారు. ఆలయ విస్తరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ శ్రీ సూర్యనారాయణ మూర్తి, ఐఐటీ ప్రొఫెసర్ శ్రీ సుబ్రహ్మణ్యం, స్ట్రక్చరల్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బీ, బీఎస్సీ ఎస్సీ అధికారులు రాము, ఈ నరసింహ చారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సపతినాయగం వల్లి నాయకం, ఈఈ దుర్గాప్రసాద్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్, మామిడిపల్లి శరత్‌తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య కొడిమ్యాల**



కరీంనగర్ నుండి నల్లగొండ వరకు వయా నమిలికొండ, శ్రీరాములపల్లి గ్రామాల ప్రజలు ప్రయాణించేందుకు నూతనంగా బస్సు సౌక ర్యం కల్పించి నేడు బస్సును ప్రారంభించి, అదే బస్సులో ప్రయాణికులతో కలిసి ప్రయాణించిన చొప్పదండి శాసనసభ్యులు & కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం.

## మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామా నికి చెందిన గోనెల కాంతమ్మ ఏడు రోజు ల క్రితం అనారోగ్యం తో మరణించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షు లు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్‌లు ఆదివారం తమ ఫౌండేషన్ సభ్యులందరితో కలిసి వారి కుటుంబాన్ని పరా మర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. అదే విధంగా దాతలు ముందు కు వచ్చి వారి కుటుంబానికి మీకు తోచిన విధంగా ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు గోనెల సాయిచరణ్, గోనెల అఖిల్, దూలం రాజయ్య, కొలిపాక పోచలింగం, గోనెల అరవింద సాయి, రాయ ణవేణి చిన్న అనిల్, రాయణవేణి కుమార్, రాయణవేణి సతీష్, గుమ్మడి అఖిల్, రాయణవేణి రాజు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య మేడిపల్లి/ భీమవరం**

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచారు. అనంతరం సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలతో 141 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల వైస్ ప్రెసిడెంట్ పుప్పాల కొమరయ్య, తోకల నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉమ్మడి రవి, గ్రామ శాఖ ప్రెసిడెంట్ బక్కూరి నరేష్, జిల్లా నాయకులు లక్ష్మణ్, మల్లేశం, బీసీ సెల్ ప్రెసిడెంట్ ముంజ కిషన్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎండి సయ్యద్, అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బురం అరుణ్, సర్పంచుల ఫోరం మండల ప్రెసిడెంట్ పుల్లూరి ఉమారాణి, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# దేవంపల్లి గురుకులంలో దారుణం

**- నిత్యం వార్తల్లో దేవంపల్లి గురుకులం - పదో తరగతి విద్యార్థి తనయ్‌పై దాడి**
**- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**సూర్య - మానకొండూర్**

గురుకులాల్లో పరిస్థితులు దారుణంగా మారుతున్నాయి. ఇక్కడ చదువులేమో గానీ.. విద్యార్థుల ప్రాణాలకు హామీ లేకుండా పోతున్నాయి. ఇందుకు మానకొండూర్ మండలంలోని దేవంపల్లి గురుకుల వసతి గృహం మొదటి వరుసలో నిలుస్తోంది. నిత్యం వార్తల్లో ఎక్కుతోంది. హాస్టల్‌లోని అసౌకర్యాలపై పిల్లల తల్లీదండ్రులు ఏకంగా రోడ్డెక్కి ధర్నా చేశారు. రాత్రి అయిందంటే చాలు విద్యార్థులు కొట్టుకోవడం పరిపాటిగా మారుతోంది. వారంలో కనీసం రెండు, మూడు ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పిల్లల తల్లీదండ్రులు వాపోతున్నారు. తాజాగా పదో తరగతి విద్యార్థికి రక్తం వచ్చేటట్టు కొట్టుకున్న మరో విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. కాశిపాక తనయ్ (బి సెక్షన్)కు చెందిన విద్యార్థిపై (ఏ సెక్షన్)కు చెందిన చరణ్ తేజ అనే విద్యార్థి ముక్కులోంచి రక్తం వచ్చేటట్టు దారుణంగా కొట్టాడు. బాధిత విద్యార్థి తల్లీదండ్రులు పూర్తి వివరాలను విలేకరులకు వెల్లడించారు. తనయ్ ముక్కునుంచి రక్తం వస్తోందని శ్యాం సార్ ఫోన్ చేసి చెప్పారు.అదే రాత్రి తాము హుటా హుటీనా కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లాం. రాత్రి 11 అవడంతో డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఇంటికి వచ్చాం. మరుసటి రోజు ఉదయం డాక్టర్ వద్దకు వెళ్లే వరకూ రక్తం కారుతూనే ఉంది.కరీంనగర్‌లోని ప్రయివేటు



ఆసుపత్రికి వెళ్లడంతో డాక్టర్ పరీక్షించి ఎక్స్‌రే తీశారు. ముక్కులోని ఎముక విరిగిందని.. వారం రోజుల్లో సర్జరీ చేయాలని.. లేకుంటే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతోందని చెప్పారు. విషయాన్ని గురుకుల ప్రిన్సిపల్, హౌజ్ మాస్టర్‌కు చెప్పాం. అయినప్పటికీ చరణ్ తేజ తల్లీదండ్రులు రాలేదు. తాము అక్కడే ఉన్న సమయంలో హాస్టల్లో ఉన్న సార్లు గొడవ పడ్డారని తెలియడంతో..తాము చేసేది ఏమీ లేక ఇంటికి వచ్చాం. వారం రోజుల లోపు సర్జరీ చేయాలని డాక్టర్ చెప్పడంతో సర్జరీ చేయించేందుకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డాం. డబ్బులు సర్దుబాటు చేసుకొని ఆపరేషన్ చేయించేందుకు ఆసుపత్రికి వెళ్లాం. ఈ విషయాన్ని చరణ్ తేజ తల్లికి చెప్పి, సర్జరీకి సంబంధించిన ఫొటోలు సెల్‌ఫోన్‌లో తీసి వారికి వాట్సాప్ ద్వారా పంపించాం. కనీసం వాటిని చూసైనా వారు మాట్లాడలేదు. ఆసుపత్రి, ఖర్చులు దాదాపు రూ. 80 వేలకు పైగా అయ్యాయి. ఇంత జరిగినా వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం తమను తీవ్రంగా కలచి వేసిందని బాధితుని తల్లి విలపిస్తూ తమ బాధను చెప్పుకుంది. హేళనగా మాట్లాడుతూ.. బనాయించాడు.. బాధిత విద్యార్థి తనయ్ హేళనగా మాట్టాడుతూ బనాయించడంతో ఎందుకు అంటున్నావని చరణ్ తేజను ప్రశ్నించాను. అలా అడుగుతుండగానే నాపై చేయి చేసుకున్నాడు. దీంతో నేను ప్రతిఘటించడంతో నా ముక్కుపై బలంగా కొట్టాడు. ముక్కు వెంబడి విపరీతంగా రక్తం వచ్చింది. వెంటనే హౌజ్ మాస్టర్ శ్యాం సార్‌కు చెప్పాను.పుట్టిన రోజు నాడే ముక్కుకు ఆపరేషన్ కావడం బాధకలిగించింది. ఎలాంటి సంబంధం లేకుండానే హేళనగా మాట్లడడమే కాకుండా నన్నే కొట్టాడ బాధితుడు బోరున విలపిస్తూ తెలిపారు. తల్లిదండ్రులు కాశీ పాక సంపత్ సుమలత మాట్లాడుతూ మా కొడుకుతో పాటు విద్యాభ్యాసం చేసుకునే చరణ్ తేజ అనే వ్యక్తి దాడి చేయగా దాడి విషయాన్ని పూర్తిగా చరణ్ తేజ తల్లిదండ్రులకు సమాచారం అందించగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మా కుమారుడు తనయ్ కి ముక్కు లోపలి వెనుక విరిగిపోవడంతో శాస్త్ర చికిత్సల అనంతరం, మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టంగా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య జమ్మికుంట**

అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం జమ్మికుంట అంబేద్కర్ చౌక్‌లో ఘనంగా జరుపుకున్నారు కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి రాజ్యాంగ పీఠికను చదివారు కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకులోబడి, క్రమశిక్షణతో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా కట్టుబడి ఉంటామని కాంగ్రేస్ పార్టీ జమ్మికుంట బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ప్రమాణం చేయించారు, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు నిర్విరామ కృషి చేసి దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులు వారి పోరాటంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా జీవితాలు త్యాగం చేశారని అన్నారు, జైలు జీవితం గడిపి



దేశ భవిష్యత్తు కోసం కీలక పాత్ర పోషించి బావి తరాలకు బంగారు భవిష్యత్తును అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ చెర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, జమ్మికుంట మండల, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాళ్ళు తోట స్వప, పుదరి రేణుక, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జద్, కాంగ్రెస్ ఫిషరీష్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి రాకేష్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, సేవాదళ్ జమ్మికుంట మండల అధ్యక్షులు పవన్,కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ దేశిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పొనగంటి రవీందర్, పూదరి శివ కుమార్ గౌడ్, దొడ్డె నవీన్, పింగిలి రమేష్, చెంచాల శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, నరిగే సుమన్, రోమల రాజకుమార్, గుల్లి జాఫన్, చాంద్ పాషా, దేవేంద్రా చారి, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్, లింగ రావ్, ప్రవీణ్ గౌడ్,అజయ్ గౌడ్, రమేష్, చింటూ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్‌ల మండల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక

**- మండల ఫోరం అధ్యక్షులుగా కటుకం మనీష్ - గౌరవ అధ్యక్షులుగా పెందోట రాజకుమార్**
**- ప్రధాన కార్యదర్శిగా మన్నె విక్రమ్ - చిరుత అంజయ్యలు ఏకగ్రీవ ఎన్నిక**

**సూర్య రామడుగు**

రామడుగు మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కిష్టాపూర్ ఉప సర్పంచ్ కటుకం మనీష్ గౌరవ అధ్యక్షులుగా పెద్దోట రాజ్ కూమర్ ప్రదాన కార్యదర్శిగా మన్నే విక్రమ్ చిరుత అంజయ్యలు ఉపాధ్యక్షులుగా బుర్ర నరేష్ ఎల్లమల వసంత కృష్ణ వేముల కూమర్ యామ అరుణ్ అర్గనైజింగ్ కార్యదర్శులుగా వేల్పుల అరుణ్ కూమర్ సందల పల్కల మహేందర్ బండారి పర్శరాములు గౌడ్ కోశాదికారిగా యండి ఫేరోజ్ కార్యదర్శులు గా కుమ్మరి అనిల్ మాడిశెట్టి రాజు కుమ్మరి అనిల్ దుద్యల రాజిరేడ్డి సంయుక్త కార్యదర్శిగా కట్ల రవళి వేంకటేశ్ బీర్ల వినోద్ కార్యవర్గ సభ్యులుగా కట్ల రాములు బండారి లక్ష్మణ్ గడ్డం సాయికృతి బద్దం లక్ష్మరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగామండలంలోని ఉప సర్పంచ్ల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఈ ఎన్నికను ఎన్నుకున్నట్లు తీర్మాణించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు కటుకం మనీష్ మాట్లాడుతూ మండల పరిధిలోని ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామఅభివృద్ధిలో ఉప సర్పంచ్లది క్రియాశీలక పాత్ర పోషిస్తామనిఅన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ఉప సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ అల్గి చైర్మన్ ఉప్పుల ఆంజని ప్రసాద్ వెలిచాల సర్పంచ్ వీర్ల నర్సింగరావు తదితరులు పాల్గోన్నారు.



## యువసేవ పురస్కార్-2026కు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కరీంనగర్**

జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని తెలంగాణ యువజన సమితి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సామాజిక సేవల్లో విశేష కృషి చేసిన వారికి "యువసేవ పురస్కార్-2026" అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలంగాణ యువజన సమితి జిల్లా అధ్యక్షుడు సత్తినేని శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ వొడ్నాల రాజు తెలిపారు.కరీంనగర్ జిల్లాలో సామాజిక సేవ, విద్య, వైద్యం, క్రీడా రంగాల్లో 2025 సంవత్సరంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన యువజనులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ఈ నెల జనవరి 10 లోగా పత్రిక క్లిప్పింగులు, ఫోటోలతో కూడిన దరఖాస్తులను 37వ డివిజన్, మంకమ్మతోటలోని మీకోసం కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.మరిన్ని వివరాలకు 8008499955, 9052641722 నంబర్లను సంప్రదించాలని తెలిపారు

## విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**



విద్యార్థులు,యువతకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు, బిజెపి జిల్లా నాయకులు,అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. యువతకు యువజన కమిషన్ ఏర్పాటు చేసి యువతకు అనేక రకాల అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చెప్పిందని కానీ దాని నెరవేర్చడంలో విఫలం అయింది అని పేర్కొన్నారు. ఇచ్చిన యూత్ కమిషన్ హామీని నెరవేర్చాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు అనేకమైన హామీలు ఇచ్చారని కానీ వాటిని నెరవేర్చడంలో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేసి చిత్తశుద్ధి చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అనుమల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు

**సూర్య రామడుగు**



ప్రధాని నరేంద్ర మోడీ మానస పుత్రిక మన్ కీ బాత్ 129వ సంచికను 17వ డివిజన్ 162 బూతులో 18va డివిజన్ 33 బూత్‌లలో శక్తి కేంద్రం ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వీక్షించారు.ఈ సందర్భంగా ప్రధాని తన ప్రసంగములో పలు అంశాలపైమాట్లాడిన తీరు ప్రశంసనీయమని భారత దేశ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో దేశంలో అనేక రంగాలలో ఇంకా అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని కోరారు.మన్ కీ బాత్ కార్య క్రమాన్ని పశ్చిమ జోన్ కన్వీనర్ జాడిబాల్ రెడ్డి బూత్ నాయకులు ఈ రెడ్డి తిరుమల్ రెడ్డి రాచకొండ సోమ శేఖర్, ఖచ్చు మధు, చందు గౌడ్ రామ్ రెడ్డి పింగళి ప్రతాప్ రెడ్డి ఉకంటి భూపతిరెడ్డి నంపెల్లి శంకర్, నాంపల్లి గట్టయ్య,మదాడి వంశీ పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన మేడి శ్రీనివాస్ గౌడ్

**- 12వసారిరక్తదానం చేసిన మేడి శ్రీనివాస్ గౌడ్**
**- ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న శ్రీనివాస్**

**సూర్య రామడుగు**



ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 12 వసారీ రక్తదానం చేసి ఆప దలో ఉన్న వారిని ఆదుకొని తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు శ్రీనివాస్. వివరాలలోకి వెళితే కరీంనగర్ లోని చలిమెడ ఆనంద రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాదే రమణ పరిస్థితి విషమించడంతో వారికి అత్యవసరంగా ప్లేట్‌లెట్స్ రక్తం అవసరమని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రామడుగు మండలం గుండి గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ వెంటనే స్పందించి ఆసుపత్రికి చేరుకొని రక్తదానం రక్త కణాలను (ప్లేట్ లెట్స్) అందజేశారు. సమయానికి స్పందించి ప్రాణదాతగా నిలిచిన శ్రీనివాస్ గౌడ్‌కు గాదే రమణ కుటుంబ సభ్యులు మిత్రులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం చేసిన రక్తదానం 12వ సారి కావడంతో "రక్తదానం జీవనదానం" అని నిరూపించిన శ్రీనివాస్ గౌడ్ చొరవను గ్రామస్తులు మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# జ్ఞాపకాల కలబోత... ఆత్మీయ పలకరింత

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల 30 వసంతాల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం**



సూర్య జూలపల్లి

వారంతా పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. ఎక్కడెక్కడలో స్థిర పడ్డారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా, మరికొందరు ప్రైవేటు ఉద్యోగాలు చేస్తుండగా కొందరు సొంతంగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇంకొందరు స్వశక్తితో కష్టపడుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరంతా 30 సంవత్సరాల తర్వాత ఒకచోటుకు చేరుకున్నారు. ఈ అపురూప ఆత్మీయ సమ్మేళనానికి మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ వేదికగా మారింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994-95వ సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు ఆ పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి విద్యార్థులు దాదాపు 80 మందికి పైగా పైగా హాజరయ్యారు. వారితో చదువుకున్న కొంత మంది విద్యార్థులు, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు వివిధ కారణాలతో మృతి చెందితే వారికి మొదటగా మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. భౌతికంగా చనిపోయిన మిత్రులు తమ మధ్య లేకున్నా వారి స్మృతులు తమతోనే ఉన్నాయన్నారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నిన్నటివరకు పెద్దతరహాగా ఉన్న వీరు ఒక్కసారిగా చిన్న పిల్లలుగా మారిపోయారు.నెరిసిన జుట్టుకు నల్లరంగు అద్దుకొని,బట్ట బుర్రలు,బోడి గుండులు,బాన పొట్టలు వేసుకుని ఆత్మీయ సమ్మేళనానికి వచ్చేసారు నాటి విద్యార్థి మగధీరులు. బారెడు జడ మూరెడు అయినా వయసు పైబడి వన్నెతగ్గినా వాడి తగ్గకుండా విచ్చేసారు ఆనాటి విద్యార్థిని సుందరీమణులు, పూర్వ విద్యార్థుల కలయిక అనగానే ఎగురుకుంటూ..! ఏదో లోకాల్లో తేలిపోతూ..! ఒరేయ్, తురేయ్,వాడు,వీడు,ఏమే,ఒసే అనుకుంటూ కలబడుతూ కౌగలించుకుంటూ 30 సంవత్సరాల జ్ఞాపకాల పుస్తకాల పేజీలను గబగబా తడిమేసుకుంటూ.. చదువుకున్న రోజులను గుర్తుకొస్తున్నాయంటూ పాటలు పాడుతూ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. ఆనాటి స్నేహితులు చెప్పుకున్న ఆనాటి ఊసులు.. మదిలో సిరి మువ్వల సవ్వడులై గిలిగింతలు పెట్టించాయి. అలాగే అప్పటి ముచ్చట్లు నవ్వుల పువ్వులు పూయించాయి. మరిచిపోయిన జ్ఞాపకాల దొంతరలు మదినిండా సంతోషాన్ని నింపాయి. ఆప్యాయంగా పిలుచుకునే పిలుపులు మనసు పొరల్లో దాగి ఉన్న ప్రేమ గాఢతను బయటకు వెదజల్లాయి. ఉపాధ్యాయుల చేత తిన్న తిట్లు చిన్నచిన్న దెబ్బలు తలుచుకుంటూ మా యొక్క ఉన్నత స్థితికి, భవిష్యత్తు మాకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులదేనని గుర్తు చేశారు. ఆనాటి విద్యార్థిని, విద్యార్థులు తాము చేస్తున్న వృత్తి, కుటుంబ వివరాలు పిల్లల చదువులు ప్రస్తుత స్థితి గతులను చెప్పుకున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో ఇద్దరు సర్పంచులుగా, ఒకరు ఉప సర్పంచ్‌గా ఎన్నిక కాగా సమ్మేళనానికి హాజరైన నేటి పెద్దాపూర్ సర్పంచ్ ఆనాటి విద్యార్థి తొగరు శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. 30 వసంతాల సందర్భంగా జ్ఞాపికలను స్వీకరించి, కేకు కట్ సంబరాలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విందు భోజనాలు ఆరగించి,ఆడి పాడి చిందులు వేసి బాల్యంలోకి వెళ్ళి ఆనందపరవశ్యాల్లో మునిగి పోయారు.

**- బాల్య మిత్రుల స్నేహబంధం మధురమైనది.**

బాల్య మిత్రుల స్నేహబంధం మధురమైనదని 30 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలిసేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

నాడెం మల్లారెడ్డి. అధ్యక్షులు భాస్కర స్వచ్ఛంద సేవా సంస్థ.

**- విద్యతో పాటు క్రమశిక్షణ నేర్పిన గురువులు, తల్లిదండ్రులే మా ఉన్నత స్థితికి మూలం**

విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పిన గురువులు, క్రమశిక్షణ సంస్కారం నేర్పించిన తల్లితండ్రులు, కుటుంబ సభ్యుల ఆశీర్వాదమే మా ఉన్నత స్థితికి మూలమని, మనతో చదువుకున్న మిత్రులకు ఎలాంటి ఆపద వచ్చిన స్నేహితులతోని పంచుకొని వివిధ రంగాల్లో ఉన్న మన స్నేహితుల కుటుంబ సభ్యులతో సహాయం తీసుకోవాలి.

**- తమ్మడవేని లింగమూర్తి, వాగేశ్వరి కళాశాల ప్రిన్సిపాల్.**

**- కొండపల్లి సతీష్.పూర్వ విద్యార్థి, వ్యాపారవేత్త.**

**- గోనె రవి పూర్వ విద్యార్థి, ఆల్ఫోర్స్ కళాశాల ఉపన్యాసకులు.**

## నూతన పాలకవర్గానికి సన్మానం

సూర్య తంగళ్లపల్లి



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులైన సర్పంచ్ మోర లక్ష్మీరాజం,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,వార్డు సభ్యులు ఎగు మామిడి సరిత విజేందర్ రెడ్డి,అడగట్ల స్రవంతి ప్రవీణ్ లకు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడమల శ్రీధర్ రెడ్డి, క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఎడమల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాలకవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం క్లబ్‌కు ఎంతో గర్వకారణం అని,గ్రామ అభివృద్ధికి మా ఫ్రెండ్స్ క్లబ్ వెన్నంటి ఉంటుందని అన్నారు.సర్పంచ్ మోర లక్ష్మీరాజం మాట్లాడుతూ ఈరోజు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన అంటే దానికి కారణం మనం ఫ్రెండ్స్ క్లబ్ అని ఈ సందర్భంగా కొనియాడుతూ,క్లబ్ అధ్యక్షునిగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం వల్లనే నన్ను గ్రామ ప్రజలు గుర్తించి సర్పంచ్ గా ఎన్నుకున్నారు.రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధికి ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు కూడా పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రంగు అంజయ్య,ప్రధాన కార్యదర్శి సామల గణేష్,సహాయ కార్యదర్శి ముక్క శ్రీనివాస్, సాంస్కృతి కార్యదర్శి ఏర శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి జూకంటి శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్ పూర్మాని లింగారెడ్డి, ప్యాక్స్ మాజీ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, మాజీ క్లబ్ అధ్యక్షుడు ఎడమల హనుమంత రెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చిత్రపటాలతో కాంగ్రెస్ నాయకులు నిరసన

సూర్య బోయినపల్లి



ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు గాంధీ చిత్రపటాలతో నిరసన తెలిపారు. ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరును తొలగించడం కేంద్ర ప్రభుత్వ కుట్ర అని మండల పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు మనుగడలో లేకుండా చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజి డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కోట్టపల్లి సుధాకర్, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ కౌడగాని వెంకటేష్,సర్పంచ్లు నల్లమోహన్, ఏనుగుల కనకయ్య,ఇల్లందుల రాజేశం,జంగం అంజయ్య,సుద్దాల మధు, గంగాధర కావ్య లక్ష్మణ్,గంగయ్య, మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ రెడ్డి,కోరేపు నరేష్,పెంచాల సత్తయ్య,ఉపసర్పంచ్‌లు మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి,గంగారెడ్డి,కళ్లేపల్లి చంద్రయ్య, నాయకులు బాబు,లాల్ కనుకయ్య, లక్ష్మారెడ్డి,ప్రవీణ్,లక్ష్మణ్,కొండ మల్లయ్యా,మెరుపుల మహేష్,ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి,జాగీరు వెంకటేష్,రామంచ శేఖర్,జనార్ధన్, శ్రీనివాస్, మహేందర్, నజీర్,లక్ష్మణ్, ప్రశాంత్.పరుశరాములు,బోయిని పరుశరాములు, గుంటి జలంధర్, రాములు,అనంతరెడ్డి,రమేష్,కన్నం రాజులు ఉన్నారు.

## "ఆట" సేవలు అభినందనీయం

**- ఆత్మీయ సన్మానం**

సూర్య గంభీరావుపేట



"ఆట" సేవలు అభినందనీయమని గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ పేర్కొన్నారు. గంభీరావుపేట పూర్వ విద్యార్థి వేణుగోపాల్ రెడ్డి ఆట సంస్థ ద్వారా అందిస్తున్న వితరణకు గంభీరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి పాలకవర్గం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధిలో మాతోపాటు భాగస్వాములుగా ఉండాలని సర్పంచ్ పాలకవర్గం కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి అవసరమైన ఎల్ఈడి బల్బులు ఇవ్వాలని సర్పంచ్ పాలకవర్గం కోరగా వేణుగోపాల్ రెడ్డి సుముఖతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నరసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సకల జన హితం కోసం గాలిపెల్లి కుమార్ శబరిమల యాత్ర

సూర్య కొత్తపల్లి



ప్రముఖ సామజిక సేవా కార్యకర్త, మథర్ థెరిస్సా జాతీయ అవార్డు గ్రహీత మరోసారి సమాజంపై తనకున్న ప్రేమను చాటుకున్నాడు. సమాజ శ్రేయస్సు కోసం, సకల జనుల సంతోషం కోసం, శబరిమల అయ్యప్ప దీవెనలు కోరుతూ గాలిపెల్లి కుమార్ తన మిత్రులతో శబరిమల అయ్యప్ప దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయన ప్రయత్నానాన్ని అందరూ ప్రశంసిస్తూ ఎంతగానో అభినందించారు. సమాజపై ఇతంటి ప్రేమ కరుణ చూపిస్తున్న గాలిపెల్లి కుమార్ నేడు మన మధ్య ఉండటం చాలా గర్వకారణం అని తెలిపారు. ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ..తన చివరి శ్వాస వరకు సమాజం కోసం, సాటి మనుషులు కోసం తన వంతు సహకారం అందిస్తూనే తెలిపారు.

## పుట్టిన రోజు సందర్భంగా మాతా శిశు కేంద్రంలో బ్లాంకెట్, పండ్ల పంపిణీ

సూర్య కరీంనగర్



నేడు రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫె సర్ డా.బంగారి స్వామి పుట్టిన రోజును పురస్కరించుకొని రెనే హాస్పిటల్‌లో మరియు స్థానిక మాతా శిశు కేంద్రంలో సుమారు 250 మంది పేషెంట్లకు బ్లాంకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్‌లో అతి త్వరలో రోబోటిక్ కీలు మార్పిడి చికిత్సను అందరికీ అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గుండె వ్యాధి నిపుణులు డా.సురేష్ కుమార్, క్రిటికల్ కేర్ వైద్యులు డా. కృష్ణా రెడ్డి, పీస్ కమిటీ సభ్యులు యం. ఏ. గఫార్ లయన్, ఫహద్ సిద్ధికి, కాంగ్రెస్ నాయకులు అస్గర్ హుస్సేన్, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ తాజ్, నాగరాజులతో పాటు రెనే హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్ బాబు, లీగల్ అడ్వైజర్స్ సంతోష్ కుమార్, రాజేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ చిత్రపటాలతో సుడా చైర్మన్ నిరసన

సూర్య కరీంనగర్



జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడంపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కొత్తపల్లి మండలం ఎల్గందల్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ నిమ్మల అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం పరితపించిన మహాత్మా గాంధీ పేరుతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నిందని ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్,ఎల్గందల్ ఉప సర్పంచ్ దేశికంటి కుమార్,గ్రామశాఖ అద్యక్షుడు ఆరే మల్లేశం,మాజీ ఎంపీటీసీ మంద రమేష్,జిల్లా బీసి సెల్ ఉపాధ్యక్షులు గుండా మల్లేశం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోనాల అశోక్ మరియు వార్డు సభ్యులు జెట్టి సత్యనారాయణ,చిన్న మల్లేశం,గుండా మల్లయ్య,వంగ కొమురెల్లి,మంగళపల్లి అనిల్,దశికంటి రాజేందర్,బోనాల పద్మ పరుశరామ్,బోనాల లావణ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యంను కలిసిన తడగొండ కుర్మ సంఘం

**- ఆలయ అభివృద్ధికి వినతి..**

సూర్య బోయినపల్లి

మండలములోని తడగొండ గ్రామ శ్రీ కృష్ణ కుర్మ సంఘం సభ్యులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలసి బీరప్ప ఆలయం వద్దకు హైమస్ లైట్ మండపనికి కావలిసిన అభివృద్ధి పనులకు నిధులు కేటా యించాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం అధ్యక్షులు దయ్యాల కొమురయ్య, సభ్యులు దయ్యాల ప్రభాకర్, గజ్జె బీరయ్య, కంబాల మల్లయ్య, గజ్జె కొమురయ్య,భూమల్ల మహేష్, దయ్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ విద్యారంగ బలోపేతమే ధ్యేయం

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రావు -టీఆర్టీఎఫ్ పెద్దపల్లి జిల్లా శాఖ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే తన నివాసంలో ఆదివారం టీఆర్టీఎఫ్ 2026 నూతన డైరీ ని, క్యాలెండర్ ను టీఆర్టీఎఫ్ ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు.



**నాణ్యమైన విద్యకు ఉపాధ్యాయులే వారధులు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి సాటిలేనిదని కొనియాడారు. “పెద్దపల్లి జిల్లాలో ఉపాధ్యాయుల అంకితభావం, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచేందుకు కృషి చేస్తున్నారు. నాణ్యమైన, గుణాత్మకమైన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందనే నమ్మకాన్ని ఉపాధ్యాయులు ప్రజల్లో కలిగించారు” అని ఆయన అభినందించారు. ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని- మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ మౌలిక వసతులు కల్పనలో భాగంగా జిల్లాలోని పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్, త్రాగునీరు, తరగతి గదుల మరమ్మత్తులు, మూత్రశాల నిర్మాణం, నూతన తరగతి గదుల నిర్మాణం ఇతర కనీస వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. కేవలం పెద్దపల్లి నియోజకవర్గం లో కోట్ల రూపా యలు వెచ్చించి చాలా పనులను చేపట్టినట్లు తెలియజేశారు.

**కేజీబీవీల అభివృద్ధి:** కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలను (KGBV)డిగ్రీ కళాశాలల స్థాయికి ఉన్నతీకరించి, పేద విద్యార్థినులకు ఉన్నత విద్యను చేరువ చేస్తాం.

**ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు**

బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన అత్యాధునిక విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ‘ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్’ను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంత సహకారం అందిస్తానని తెలియజేశారు. టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ మాట్లాడుతూ.. జిల్లాలో మూతపడే స్థితిలో ఉన్న పాఠశాలలను తిరిగి తెరిపించడంలో ఎమ్మెల్యే చూపుతున్న చొరవను అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1141 ‘జీరో ఎన్‌రోల్‌మెంట్’ పాఠశాలలను సమీప హ్యాబిటేషన్లకు అనుసం ధానం చేసి పునరుద్ధరించాలని కోరారు. ఇందులో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మనగడకు వాటి అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు. రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్ రావు గారు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల బాగు కోసం తాము నిరంతరం శ్రమిస్తామని, అదే సమయం లో ఉపాధ్యాయులకు సంబంధించిన డి.ఎ, పి .ఆర్.సి, ఇతర పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, రవికుమార్, మహేందర్ రెడ్డి, అశోక్ కుమార్, శ్రీనివాస్ జిల్లా నాయకులు రవీందర్ రావు, విటల్, ప్రేమ్ సాగర్, మహేష్ కుమార్, రమేష్, కరుణాకర్ రెడ్డి వివిధ మండలల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగరాజు, లక్ష్మీనారాయణ, రమేష్, మహేందర్, దస్తగిరి ఇతర ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి బాలుర వాలీబాల్ టోర్నమెంట్

**సూర్య, శంకరపట్నం**




శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి బాలుర వాలీబాల్ టోర్నమెంట్‌ను నేడు నిర్వహిస్తున్నట్లు కేశవపట్నం ఎస్ఐ కే. శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ టోర్నమెంట్ నేడు ఉదయం 8 గంటలకు కేశవపట్నంలోని ఆల్ఫ్రెడ్ నోబెల్ స్కూల్ ప్రాంగణంలో ప్రారంభమవు తుందని తెలిపారు. “ సే నో డ్రగ్స్... సే యెస్ టు స్పోర్ట్స్ “ అనే నినా దంతో ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. యువతను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచి క్రీడల వైపు ప్రోత్సహిం చడమే లక్ష్యమ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అలాగే ఏసిపి మాధవి, సిఐ వెంకట్ ప్రత్యేక అతిథులుగా పాల్గొననున్నారని వివరించారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి బాలుర జట్లు ఈ పోటీల్లో పాల్గొన నున్నట్లు తెలిపారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎస్ఐ కోరారు.

## నేడు నూతన ప్రజా ప్రతినిధులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో హుజురాబాద్ మండలంలో విజయం సాధించిన బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజా ప్రతినిధులకు సన్మానం చేస్తున్నట్లు ప్రజాస్వామ్య బిసి ఉద్యమ వేదిక హుజురాబాద్ కన్వీనర్ సాదుల రవీందర్ బాబు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండలం లోని 20 గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బహుజ నులు 15 మంది విజయం సాధించారని, వారిలో సర్పంచులు, ఉప సర్పంచులకు ఈనెల 29వ తేది సోమవారం హుజురాబాద్ క్లబ్ లో సన్మానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సన్మాన సభకు బహుజనులంతా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిసి ఉద్యమ నాయకులు భీమోజు సదానందం, పులి జగన్నాథం, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, మాజీ ఎంపిపి అనగొని వెంకటరాజం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని పిలుపు

### - సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలో ఏడు గ్రామాలలో గెలిచిన సర్పంచ్ లకు ఓసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం చిగురుమామిడి మండలంలోని ఏడు గ్రామాల్లో ఇటీవల సర్పంచులుగా గెలుపొందిన రెడ్డి కమ్యూనిటీకి చెందిన సర్పంచ్ లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. మండ`లంలోని లంబాడిపల్లి సర్పంచ్ కాటం సంపత్ రెడ్డిని,సీతారాంపూర్ సర్పంచ్ గోగురి లక్ష్మీ మురహరి డ్డిని,సుందరగిరి సర్పంచ్ జంగా శిరీష వెంకట రమణారెడ్డిని,రామంచ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డిని, గుణుకులపల్లి సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డిని, పీచుపల్లి సర్పంచ్ పీచు సత్యనారా యణ రెడ్డిని,ఓగులాపూర్ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డిని ఆల్ఫో ర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేం దర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయటంలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయ కులు సుదర్శన్ రెడ్డి,చిగురుమామిడి తాజామాజీ వైస్ఎంపీపీ బేతి రాజి రెడ్డి,రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు పోటు మల్లారెడ్డి, లంబాడి పల్లె రెడ్డి సంఘం అధ్యక్షుడు పింగిలి సంపత్ రెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జమ్మికుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా సురేందర్రావు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా శాయంపేట సర్పంచ్ మడికొండ సురేందర్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆయనకు 11 మంది సర్పంచులు మద్దతు తెలిపారు, ఈ సమావేశంలో గంగ్రపల్లె సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ .బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లివనజ రాజయ్య .వెంకటేశ్వర్ల పల్లె సర్పంచ్ పోల్సాని వినోద నారాయణరావు, శంభుని పల్లె సర్పంచ్ రాసపల్లి కోమల సదానందం, అంకుశ పురం సర్పంచ్ కావడి కుమారస్వామి, సైదాబాద్ సర్పంచ్ పూప్పల రాజారాము,పెద్దంపల్లి సర్పంచ్ ఎగిత పద్మ కుమార్ ,జగ్గయ్య పల్లె సర్పంచ్ గట్టు హేమలత వీరన్న ,నాగంపేట సర్పంచ్ కప్పల పోచయ్య ,పాపక్కపల్లె సర్పంచ్ గజనవేణి లక్ష్మి ఐలయ్య లు పాల్గొన్నారు సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన సురేందర్రావును జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావురావు సింగిల్ విండో మాజీ చైర్మన్ పొనగంటి సంపత్, మాదిరెడ్డి వెంకటరెడ్డి బల్మూరి సుబ్బారావు తోట లక్ష్మణ్ మాజీ ఎంపీటీసీ రాజయ్య పాలూరు నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగినది.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28 న కాంగ్రెస్ పార్టీ కి పునాదులు పడ్డాయని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు స్వాతంత్ర్యం సాదించేంత వరకు బ్రిటిషర్ల గన్నులకు, వెన్నులు చూపని ధైర్యవంతులు, పోరాటయోధులు గల పార్టీ దేశంలో ఏదైనా ఉన్నదంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆ సమయంలో క్విట్ ఇండియా, ఉప్పు సత్య గ్రహం వంటి ఉద్యమాలను ఆహింసే ప్రధాన ఆయుదంగా దేశాన్ని ఒక తాటి పైకి తెచ్చిన ఘనత మహాత్మా గాంధీకీ దక్కుతుందని,ఆయన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయంగా తీసుకుంటే కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు ఆయన పేరు మీద ఉన్న పేరును తీసివేయాలి చూస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్రా నారాయణ రెడ్డి,సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సుందర నగర్ లో ఆదివారం పట్టణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారంతా శిబిరానికి విచ్చేసి పరీక్షలు చేయించుకున్నారు. సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ 35వ వార్డులో బిజెపి పట్టణ కార్యదర్శి సూరం వినయ్ ఆధ్వర్యంలో వర్ష కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి శిబిరానికి ప్రజలు తరలివచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకొని పలు సూచనలు సలహాలు తీసుకున్నారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించేందుకు ముందుకు వచ్చారు. టీవీలు సెల్ ఫోన్ ల ప్రభావంతో కంటి చూపు మందగిస్తుందని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ కోరారు.

# ఇండ్లపైన తోటలు... పర్యావరణానికి బాటలు

## - పట్టణాల్లో టెర్రస్ గార్డెన్‌పై పెరుగుతున్న ఆసక్తి

**సూర్య, హుజురాబాద్**

నేటి ఆధునిక యుగంలో ప్రజలకు ఆరోగ్యం పై, పర్యావరణ పరిరక్షణ పై ఆలోచన పెరగడంతో పట్టణాల్లో టెర్రస్ గార్డెన్ పై ఆసక్తి పెరిగింది. ఎంచక్కా తమ ఇండ్లపైనే పండ్ల తోటలు పెరగ దంతో పర్యావరణానికి బాటలుగా మారాయి. ప్రస్తుతం మార్కెట్ లో దొరికే కూరగాయలు, పండ్లు పూర్తిగా రసాయన మందులు వాడినవే కావడంతో వాటిని తిన్న ఆరోగ్యం బాగుండదనే ఆలోచన చైతన్యం ప్రస్తుత ప్రజల్లో పెరిగింది. గ్రామాల్లో చాలా మంది రైతులు వ్యవసాయం చేసుకుంటూ కూరగాయలు పండిస్తారు కానీ పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలలో భూములు లేని వారికి పర్యావరణం పై ఆరోగ్యం పై ఆసక్తి ఉన్నవారు ఆరోగ్యవంతమైన కూరగాయలు పండ్లు తినాలని అనుకునే వారి సంఖ్య పెరుగుతుండడంతో టెర్రస్ గార్డెన్ సాగుపై ఆసక్తి పెరిగింది. బహుళ ప్రయోజనక రమైన టెర్రస్ గార్డెన్ ను రూఫ్ గార్డెన్ గా, మిద్దె తోటగా పిలుస్తున్నారు. తోట పని ఒక బాధ్యతగా భావించేవారు టెర్రస్ గార్డెన్ ను పెట్టుకొని తమ కుటుంబానికి ఆర్గానిక్ కూరగాయలను సంపా దిస్తున్నారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడలో డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్



ప్రొఫెసర్ గా పని చేస్తున్న వకులాభరణం స్వరూప రాణి పండ్ల, కూరగాయల సాగుపై ఉన్న ఇష్టంతో తన ఇంటి పైన భర్త వెంకటేశ్వర్ల సహకారంతో సాగు చేస్తుంది. వృత్తిరీత్యా జీవశాస్త్ర అధ్యాపకురాలు కావడంతో ఆమెకు పండ్ల, కూరగాయల సాగు అన్న బహుళ ఇష్టం. అదే ఇష్టంతో ఆమె ఇంటి పైన ఒక తోటనే తయారు చేసింది. ఆ తోటలో ఒక 30 నుండి 50 రకాల కూరగాయలు, పండ్లు పండిస్తున్నారు. ఆరు నెలల క్రితం చిన్నగా ప్రారంభమైన ఆమె టెర్రస్ గార్డెన్ ప్రస్తుతం చల్లటి వాతావరణం కలిగి ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆమె తన దాబాపై ఆకుకూరలు అయిన తోటకూర, పాలకూర, చుక్కకూర, గోంగూర, చెన్నంగి, మునగ, మెంతి, పూదీనా, వంకాయ, చిక్కుడు, గోరుచిక్కుడు, అలసంద, చెమ్మకాయ, బీర, జామ, స్టార్ ఫ్రూట్, సపోటా, ఉసిరి, పూలమొక్కలు, పలు మొక్కలను ఆమె పెంచుతుంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం తోట పని చేయడం అలవాటుగా మార్చుకుంది. గత నాలుగు నెలలుగా వారు మార్కెట్ కు వెళ్లి కూరగాయలు కొనడం లేదు అంటే అతిశయోక్తి కాదు. వారికే కాకుండా వారి బంధువులకు కూడా ఆర్గానిక్ కూరగాయలు పనులను అందిస్తున్నారు.

**- ఆరోగ్యం కోసమే టెర్రస్ గార్డెన్...**

**- వి. స్వరూప రాణి...**



రసాయనిక మందులు వాడిన కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యం పాడవుతుం దని, ఆరోగ్యం కోసం తన ఇంటి పైనే పండ్లు, కూరగాయలను సాగు చేస్తూ టెర్రస్ గార్డెన్ ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. స్వరూప రాణి అన్నారు.

# బీసీ సర్పంచులకు ఘన సన్మానం

## - బీసీల ఐక్యతే మహాబలం - బీసీ సమస్యల పరిష్కారమే లక్ష్యం

## - బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య, పోలాస నరేందర్

**సూర్య, వేములవాడ**

బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా ఎన్నికైన బీసీ సర్పంచులకు మున్నూరు కాపు సంఘ భవనంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా బీసీల హక్కుల సాధనకు బీసీ సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ముందుండి బీసీ ఉద్యమాన్ని నడి పించాలని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పిలుపుని చ్చారు. బీసీ రిజర్వేషన్ల సాధన విషయంలో ఎలాంటి వెనుకడుగు ఉండబోదని స్పష్టం చేస్తూ, బీసీల జనాభా దామాషా ప్రకారం కోటా–వాటా కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇటీవల బీసీ రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, తీవ్ర నిరాశతో ప్రాణత్యాగం చేసిన బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారికి సమావే శంలో మౌనం పాటించి ఘనంగా నివాళులు



అర్పించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 260 సర్పంచ్ స్థానాలకు గాను 120 మంది బీసీ సర్పంచులు గెలవడం బీసీల ఐక్యతకు నిదర్శనమన్నారు. బీసీలకు 56 స్థానాలు రిజర్వ్ కాగా, జనరల్ స్థానాల్లో 64 స్థానాల్లో బీసీలు గెలుపొందడం రాజకీయ చైతన్యానికి ప్రతీకగా పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 12,733 సర్పంచ్ స్థానాలకు గాను 5,013 స్థానాల్లో బీసీలు విజ యం సాధించడం బీసీ సమాజానికి గర్వకారణ మని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘాన్ని గ్రామస్థాయిలో బలోపేతం చేయడా నికి గ్రామ కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. బీసీల ఐక్యతే మహాబలమని, బీసీల పోరాటం ఎవరికీ వ్యతిరేకం కాదని, బీసీ సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్, బీసీ సంఘం జిల్లా నేతలు మారం కుమార్, జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు తీగల శేఖర్ గౌడ్, గుజ్జె శివరాం, కందుకూరి రామా గౌడ్, కొండ కనుకయ్య, లింగం పెల్లి దేవయ్య, చింతలకోటీ రామస్వామి గౌడ్, ఇల్లందుల వెంకటేష్, మైలారం రాము, బుర్ర దశ గౌడ్, పినిశెట్టి శేఖర్, ముద్రకోలా వెంకన్న, ఉయ్యాల భూమయ్య గౌడ్, ముద్రకోల హీలపతి, కుంభం రవీందర్, జవ్వాజి అంజయ్య, తూమ్ రాజు, కోరుధాల తిరుపతి, బుర్ర లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# మరిమడ్లలో చిరుత కలకలం

## - గొర్రెల మందపై అర్ధరాత్రి దాడి - గ్రామస్థుల్లో భయాందోళన

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం మరిమడ్ల లో చిరుతపులి సంచారం కలకలం రేపింది. శనివారం అర్ధరాత్రి గ్రామ శివార్లలో ఉన్న గొర్రెల మందపై చిరుత దాడి చేయడంతో గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది.మరిమడ్ల గ్రామ పరిసరాల్లో గొర్రెల కాపరులు తమ మందను కాపాడుకుంటున్న సమయంలో, ఆకస్మికంగా ప్రత్యక్షమైన చిరుత దాడికి తెగబడింది. ఈ ఘటనలో ఒక మేక తీవ్రంగా గాయపడగా, మరో మేకను అడవిలోకి లాక్కెళ్లేందుకు చిరుత ప్రయత్నించింది. అయితే కాపరులు కేకలు వేయడంతో చిరుత అక్కడి నుంచి పరారైంది. ఈ ఘటనపై స్పందించిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అయిఫ్ ఖాన్ మాటా ్డుతూ, ఇది చిరుత దాడేనని ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు. అటవీ ప్రాంతానికి



సమీపంలో ఉన్న గ్రామాలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో రైతులు, గొర్రెల కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చిరుత దాడితో మరిమడ్ల గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి చిరుతను పట్టుకు నేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# భీమన్న సేవలో ప్రముఖులు

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని వేములవాడ ఏఎస్పి కే రుత్విక్, ఆంధ్రప్ర దేశ్ మాజీ డీజీపీ, ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమల రావు కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ ఈవో రమాదేవి వారికి శేష వస్త్రం అలంకరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.వారి వెంట ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శివ సాయి, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ విద్యా సదస్సుకు జనగామ బయలుదేరిన జిల్లా బృందం

**సూర్య, జగిత్యాల**



జనగామ లో నిర్వహిస్తున్న విద్య సదస్సు కు జగిత్యాల జిల్లా నుండి టి ఎస్ యు టి ఎఫ్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య అభివృద్ధి మరింత జరగాలని, ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలైన రావలసిన బకాయిలు 700 కోట్లకు బదులు 1500 కోట్లు మంజూరుకు, పిఆర్సి,డి.ఏ,హెల్త్ కార్డులు,వివిధ యాజమాన్యాల పాఠశాలల సమస్యలను ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి మంత్రివర్గ ఉప సంఘం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా హామీ ఇచ్చారు. సదస్సులో స్థానిక శాసనస భ్యులు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి,జేఏసీ చైర్మన్ బూరం జగదీశ్వర్, జిల్లా నుండి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమే శ్వర్, ఉపాధ్యక్షులు డా. టి. శ్రీనివాస్, స్వర్ణ లత, శ్రీధర్, వి. శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్, బల్ల సత్యనారాయణ, యాదగిరి, నరేష్ తదితరులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల గురించి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రాజేందర్ రెడ్డి

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ టియూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ అధ్యక్షుని గా ఎల్లాల రాజేందర్ రెడ్డి (వార్త) తన సమీప ప్రత్యర్థి బైరీ రాజేష్ గౌడ్ (వెలుగు) పై విజయం సాధించారు. ఆదివారం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్ (సాక్షి) గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా బద్దెనపెల్లి మల్లేశం, మునీపట్ల దేవేందర్, శనిగరపు శ్రీనివాస్లు ఎన్నికయ్యారు. కోశాధికారిగా బోయినపల్లి శ్రీధర్ రావు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సంయుక్త కార్యదర్శు లుగా నారాయణ రెడ్డి, గంటె మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కడర్ల రంజిత్ లు విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, ఎల్ల క్రాంతి, ఎండి సాబిర్, సామ మహేష్, డిండిగాల శ్రీనివాస్, కల్లెడ హరీష్, కట్కూరి సంతోష్, వాసం రఘులు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి, ఎన్నికల అధికారి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ తదితరులు అభినందించారు.

# దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకం

- వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

దేశ స్వాతంత్రం కోసం పోరాడడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి కీలకమని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 141 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయా వరణలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి ప్రజల్లో చైతన్యం నింపిన పార్టీ కాంగ్రెస్ అన్నారు.



స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలకంగా పని చేసిందని అన్నారు. ఇప్పటికే గత రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. పేద ప్రజల బాగు కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వారిని అభివృద్ధి పథం లోకి తీసుకెళ్ళిందని అన్నారు. రైతుల, పేదల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. మండలంలోని శాలపల్లి - ఇందిరానగర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...**

హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం హుజురాబాద్ జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండల, పట్టణ పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు 25లక్షల విలువ చేసే చెక్కులను ప్రణవ్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెక్కులు తీసుకున్న వారు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ**


**సూర్య, ఎలిగేడు**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవవేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన పార్టీ ,దేశాన్ని నిర్మించిన పార్టీ,తెలంగాణా సాధించి తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు గారు,ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు కప్పల ప్రవీణ్, పల్లెర్ల వెంకటేష్ గౌడ్,ఏలేటి వెంకట్ రెడ్డి,రంగు లత శ్రీనివాస్ గౌడ్, సుల్తాన్ పూర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రావు, మండిగ రాజ నరసయ్య , కొండ తిరుపతి గౌడ్ ,ఎలిగేడు సింగిల్ విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ తాటిపల్లి రమేష్ బాబు,ఎలిగేడు మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్వర రావు , కాంగ్రెస్ నాయకులు, రైతుసంఘం నాయకులు,యువకులు పాల్గొనడం జరిగింది.

## పన్నూరు నూతన సర్పంచ్ కు సన్మానం


**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు నూతన నంగా పన్నూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చిందం మహేష్ ను ఆదివారం తెలంగాణ ఉద్యమ కారులు మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన డిమాండ్లపై వినతి పత్రం అందజేస్తూ శాలువతో సత్కరించారు.తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు కోతి జ్యోతి రెడ్డి తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు తెలంగాణ ఉద్య మకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, వనం శేషగిరిరావు, బొల్లవరం భాస్కరరావు సిరిమల్ల తిరుమల్ రావు, బందెల సారంగపాణి, ఉడుత శంకర్,కనుకుట్ల బానేష్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## జక్కని రామచంద్రంకు ఘన నివాళులు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ముంబై లాంటి మహానగరాలకు దీటుగా సిరిసిల్లలో కేబుల్ ప్రసారాలకు ఆద్యం పోసిన ఎస్ఎస్ కేబుల్ భాగస్వామి జక్కని రామచంద్రం ఇటీవలే గుండెపోటుతో మృతిచెందగా ఆదివారం సిరిసిల్లలో సంతాప సభ ఏర్పాటు చేశారు. మహానగరాలకు దీటుగా సిరిసిల్ల కార్మిక క్షేత్రాల్లో మెరుగైన కేబుల్ ప్రసారాలకు ఆద్యం పోసిన జక్కని రామచంద్రం ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా వారికి లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో సంతాప సభ ఏర్పాటు చేశారు.ఇట్టి సంతాప సభలో రామచంద్రం చిత్రపటానికి కుటుంబ సభ్యులతో పాటు కేబుల్ యాజమాన్యం, ఆపరేటర్లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంచిత నానికి మారుపేరుగా జక్కని రామచంద్రం సిరిసిల్ల ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా సిరిసిల్ల ప్రజలకు మెరుగైన కేబుల్ ప్రసారాలను అందించడంలో ముఖ్య భూమిక పోషించావని గుర్తు చేశారు.సేవే లక్ష్యంగా ముందుకు వచ్చిన రామచంద్రం ఇక్కడి ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని ఆయన లేని లోటు కేబుల్ రంగానికి తీరనిదని అన్నారు.వారి ఆశ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ కేబుల్ అధినేత కూర అంజిరెడ్డి,కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని లింగారెడ్డి, ఆకునూరు బాలరాజు,యాట రాములు,మ్యాన రవి,నరసయ్య,రమేష్,తడక విశ్వనాథం,మచ్చ ఆనందం,కర్నాల భద్రాచలం,ఎండి సలీం,జక్కని రామ చంద్రం కుటుంబ సభ్యులు జక్కని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజును పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగరవేసి వేడుకలు నిర్వహించా రు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ 1885 డిసెంబరు 28 న స్థాపితమైన ఈ పార్టీ ఆసియా, ఆఫ్రికాల్లో విస్తరించిన బ్రిటిష సామ్రాజ్యంలో ఉద్భవించిన తొట్టతొలి ఆధునిక జాతీయవాద పార్టీ.1920 ల నుండి మహాత్మా గాంధీ నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ భారత స్వాతంత్ర్యోద్యమంలో అగ్రభాగాన నిలిచి పోరాడి oది.భారతదేశ ఖ్యాతిని నలుమూలల వ్యాపింపజేసి దేశం అభివృద్ధి పథంలో నడవడానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో దోహదం చేసిందని, ఎంతోమంది మేధావులను విద్యావంతులను ఈ దేశ ప్రధానులుగా, రాష్ట్ర ముఖ్యమం త్రులుగా అందించిన ఘనమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ దేశ ఆర్థిక రంగం, రైతు సంస్కరణ చట్టాలు విద్యా హక్కు చట్టాలు, ఉపాధి హామీ చట్టాలు, ఎన్నో ఉపాధి సంస్కరణలు ఈ దేశానికి అందించడం జరిగింది, రాహుల్ గాంధీ ప్రధాని అయేంతవరకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె ప్రవీణ్ కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచులు మోరెల్ లక్ష్మీరాజం, గడగొని సాగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము, లక్ష్మణ్ గౌడ్, జూపల్లి రాజేశ్వర్ రావు, మునిగేల రాజు,మచ్చ శ్రీనివాస్, యూత్ కమిటీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## ట్రిపుల్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించిన రామచంద్రం

**సూర్య కోనరావుపేట**



బీ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కరీం నగర్ జిల్లా ఆధ్వర్యం లో నిర్వహించిన స్టేట్ స్పోర్ట్స్ మీట్లో కోనరా వుపేట మండ ల కేంద్రా నికి చెందిన బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం గోల్డ్ మెడల్ సాధిం చాడు. కరీంనగర్లో శనివారం జరిగిన పోటీలో ట్రిపుల్ జంప్ ఈవెంట్లో పాల్గొని గోల్డ్ మెడల్ పొందాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధిం చడంపై జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్, జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల శేఖర్ జిల్లా క్రీడాకారులు రామచంద్రం కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**-15 గ్రామ పంచాయతీల్లో ఎగిరిన మువ్వన్నెల జెండా**

**- దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్న నాయకులు**

**సూర్య, ముత్తారం**



ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం. ముత్తారం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తం గా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవి ర్భావ దినోత్సవ వేడుకలను మం డల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో పార్టీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ పోషించిన పాత్ర అద్వితీ యమని, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ముత్తారం మాజీ సర్పంచ్ రజిత రఫీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుచ్చం రావు, కసివోజుల వీరా చారి, నూనెటి కృష్ణ, తాటిపాముల శంకర్, రాపెల్లి రామన్న, గాదం శ్రీనివాస్, కుక్కల చంద్రమౌళి, బాలసాని రాజుకు మార్, అనుము గోపాల్, కోలా విజయ్, మ్యాదరి శేఖర్ పాల్గొన్నారు.

## మోటర్ స్టార్టర్ బాక్సులు, స్టార్టర్ల ఫ్యూజులు ధ్వంసం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లోంకకేసారం గ్రామంలో రైతులకు చెందిన మోటర్ స్టార్టర్ బాక్సులు, స్టార్టర్ల ఫ్యూజులు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.వీరగోని శ్రీనివాస్ కు చెందిన నాలుగు, బోయిని చంద్రయ్య,రోడ సతీష్ ఇతర రైతులకు చెందిన వాటిని ధ్వంసం చేశారు. ఇది యాదృచ్ఛికంగా జరిగిన ఘటన కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ఓర్చుకోలేక, వెనుకనుండి కుట్రలు పన్ని, కదుపు మంటతో చేసిన పనిగా మేము భావిస్తున్నామని ఒక వర్గం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచా రం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# ఓసి ల సింహగర్జనను విజయవంతం చేయాలి

**సూర్య, హుజురాబాద్**



జనవరి 11వ తేదీన హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో జరిగే ఓసిల సింహ గర్జన మహాసభను విజయవంతం చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో సింహ గర్జన సభ విజయవంతానికి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సభలో పలువురు రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఓసీల హక్కుల కోసం ఓసిలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. హన్మకొండ లో జరిగే సింహ గర్జన సభకు భారీగా తరలివచ్చి ఓసీల చైతన్యాన్ని ప్రభుత్వానికి తెలుపాలన్నారు. ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం కోసం కొన్ని దుష్ట శక్తులు చేస్తున్న అసత్య ప్రచారాలు, పన్నుతున్న కుట్రలను సాగనివ్వబోమని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో చట్ట బద్దత గల ప్రత్యేక ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఓసి విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హత మార్కులను 90 నుంచి 70 కి తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసి రాష్ట్ర నాయకులు చందుపట్ల నర్సింహా రెడ్డి, గూడూరి స్వామి రెడ్డి, పోరెడ్డి శంతన్ రెడ్డి, తాటిపల్లి రాజన్న, కంకనాల సరోజన, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, గందే శ్రీనివాస్, పోల్సాని రామారావు, ముచ్చ సమ్మిరెడ్డి, రాంరెడ్డి, మూగల రాజిరెడ్డి, క్యాస ఉపేందర్, పోరెడ్డి కిషన్ రెడ్డి, గోలి సరోజన, గూడూరి స్వామి రెడ్డి, ఏనుగు మహిపాల్ రెడ్డి, కొన్నె సమ్మిరెడ్డి, ఉమ్మెంతల శ్యాం సుందర్ రెడ్డి, సారబుడ్ల రాజి రెడ్డి, ఈదులకంటి దేవేందర్ రెడ్డి, దోమకుంట్ల దేవేందర్ రెడ్డి, గూడూరి చైతన్య రెడ్డి, గూడూరి మల్లారెడ్డి, బోయినపల్లి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల పక్షాన నిలిచిందే కాంగ్రెస్ పార్టీ

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి - ఇల్లంతకుంట లో ఘనంగా పార్టీ అవిర్భావ వేడుకలు**

**సూర్య,ఇల్లంతకుంట**



కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వతంత్రం తీసుకొచ్చి పార్టీ, దేశ ప్రజల సంక్షేమమే ద్యేయంగా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి అభివృద్ధికి బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీయేననిముస్కానీపేట సర్పంచ్, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, పార్టీ జెండా ను ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలాగే పేద బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడు అండగా ఉంటూ ప్రజల పక్షాన నిలబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, దేశంలో ఇప్పుడు నడుస్తున్న చాలా సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినవే , దేశానికి దశ దిశ చూపించి ందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అని స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఇప్పుడు కేంద్రంలో బిజెపి పార్టీ ప్రజలకు మేలు చేయ కుండా పథకాల పేర్లను మారుస్తూ కాలం వృధా చేస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీ సంబం ధించిన పేరును మారుస్తూ గాంధీ అనే పదం లేకుండా చూడాలని బిజెపి వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. వెంటనే పేరు మార్చకుండా పని దినాలను పెంచుతూ పేదలకు ,బడుగు బలహీన వర్గాలకు ఉపయో గకరంగా ఉండేలాగా వివరించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కోఆర్డినేటర్ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురా లు పుష్పలత, మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకట్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, సర్పంచులు మామిడి రాజు, కథ మల్లేశం, నవీన్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశం, వెంకట్ రెడ్డి, సత్యలక్ష్మి, వీరేశం , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నరేష్, మైనారిటీ సెల్ అధ్యక్షులు జమాల్, సినియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు , యువకులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి మల్లేశం చేసిన సేవలు ఎనలేనివి

**సూర్య, హుజురాబాద్**



ఉద్యోగాన్ని కేవలం జీతం కోసం కాకుండా అంకితభావంతో విద్యారంగానికి చంద్రగిరి మల్లేశం చేసిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబికా కన్వెన్షన్ హాల్ లో స్కూల్ అసిస్టెంట్ చంద్రగిరి మల్లేశం పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 41 సంవత్సరాలుగా విద్యారంగానికి మల్లేశం అంకిత భావంతో చేసిన సేవలు ఇతర ఉపాధ్యాయులకు ఆచరణనీయమని, స్ఫూర్తిదాయకమని అన్నారు. పదవి విరమణ తర్వాత సమాజం కోసం ఆయన పని చేయాలని పలువురు సూచించారు. వృత్తినే దైవంగా భావించిన మల్లేశం ముక్కు సూటిగా వ్యవహరించేవాడని, అదే సమయంలో అందరికి సహాయం చేసే గుణం కలవాడని అన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి మల్లేశం దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు టి. లింగారెడ్డి, ఏ. శ్రీనివాస్ రెడ్డి, పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, నరహరి చక్రధర్, బండ శ్రీనివాస్, ఖైరునిసా బేగం, తిరుమల, సొల్లు సారయ్య, విడపు రాజు, సరోజన, భారతి, పోతుల సంజీవ్, సొల్లు అశోక్, కుటుంబ సభ్యులు చంద్రగిరి, కొమురయ్య, చంద్రగిరి శ్రీనివాస్, చంద్రగిరి ప్రభాకర్, డాక్టర్ ప్రదీప్, ప్రపుల్ల కుమార్, డాక్టర్ ప్రజ్ఞ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ అంటూనే గాడ్సే వారసత్వాన్ని కొనసాగిస్తుంది

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు పట్ల జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయ, డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పాల్గొన్నారు.సిరిసిల్ల పట్టణంలోని మాత్మ గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడానికి నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల పేర్లను మార్చడమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు. కేంద్రంలోని అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుపేదలకు ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించే ఉద్దేశంతో రూపొందించడం జరిగిందని ఈ పథకం ద్వారా కార్మికుల వలస జీవితాలు మెరుగు పడ్డాయని అన్నారు.యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ నిరుపేదల పక్షాన ఆలోచించి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందిస్తే మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉండి అమలులోకి తీసుకువచ్చారని అన్నారు.మహాత్మా గాంధీ అంటే మాకు ప్రేమ ఉంది అంటూనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గాడ్సే వారసత్వాన్ని కొనసాగిస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గాంధీ పేరు తొలగిస్తుందని అరపించారు.

# ఆ"పూర్వ" కలయిక

**సూర్య, భీంగల్**



భీంగల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1999–2000 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల విరామం తర్వాత తిరిగి ఒక్కచోట చేరిన స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాల జీవితం నాటి అనుభవాలు, ఉపాధ్యాయులతో గడిపిన మధుర క్షణాలు, తరగతి గదుల్లో జరిగిన చిన్నచిన్న సంఘటనలు, ఆటల మైదానంలో గడిచిన రోజులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా చర్చించుకున్నారు. అప్పటి బాల్య స్నేహాలు ఇప్పటికీ చెరిగిపోని అనుబంధాలుగా కొనసాగుతున్నాయనడానికి ఈ సమ్మేళనం నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ పార్టీ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చింది. ఆటపాటలు, సరదా కార్యక్రమాలతో సమ్మేళనం ఉత్సవంలా కొనసాగింది. ఉద్యోగాలు, కుటుంబ బాధ్యతలతో నిత్య జీవనంలో బిజీగా ఉన్నప్పటికీ, ఈ రోజున అందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి కొద్దిసేపు గడపడం విశేషంగా మారింది. స్నేహితుల మధ్య పరస్పర సహకారం, ఐక్యత, మానవసంబంధాల విలువలను గుర్తు చేసేలా ఈ సమ్మేళనం సాగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను తరచుగా నిర్వహిస్తూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే మధుర జ్ఞాపకంగా మిగిలిందని పాల్గొన్న విద్యార్థులు తెలిపారు.

## అన్నను చంపిన నిందితుడికి రిమాండ్

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని మోటాట్ పల్లి గ్రామంలో శనివారం ఎర్ర రాజు అనే వ్యక్తిని హత్య చేసిన అతని తమ్ముడు శివ కుమార్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ సంపత్ కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిందితుడిని ప్రవేశపెట్టారు. తన సోదరుడు అక్రమ సంబంధం పెట్టుకోవడం వల్ల తనకు పెళ్లి సంబంధాలు రావడంలేదని, అలాగే పంటకు సంబంధించిన డబ్బులు దుబారా చేయడం వల్ల కోపంతో అన్నను చంపినట్లు నిందితుడు శివకుమార్ ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ మేరకు శివకుమారును అరెస్ట్ చేసి రిమాండ్ కొరకై జైలుకు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## మొక్కులు చెల్లించిన యువజన కాంగ్రెస్ నాయకుడు

**సూర్య ముత్తారం**



మొక్కు చెల్లించిన యువజన కాంగ్రెస్ నాయకుడు. కేశనపల్లి గ్రామ సర్పంచ్‌గా పెగుడ తిరుమల కుమార్ యాదవ్ ఘన విజయం సాధించడంతో కేశనపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలవేన మారుతి కేశనపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కు చెల్లించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో, ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఎన్నికైన పెగుడ తిరుమల కుమార్ యాదవ్ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని, గ్రామ ప్రజలు ఇచ్చిన మద్దతు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని, సర్పంచ్ పెగుడ తిరుమల కుమార్ యాదవ్ నాయకత్వంలో కేశనపల్లి గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ పెద్దమ్మ తల్లికి పూజలు చేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమం లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌కు సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, సర్పంచ్ పెగుడ తిరుమల కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ యాదవ్, ఉపసర్పంచ్ సింగనవేన సదయ్య యాదవ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఎందుకు కాంగ్రెస్ పార్టీ ముసలి కన్నీళ్లు

## - మండలంలో దెబ్బతిన్న సర్పంచులు - ఓటమిలో మండల కాంగ్రెస్ పార్టీ పెద్ద చేతులు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమమిడి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఎలక్షన్లో చిగురుమామిడి మండలం ఓటములు పాలు కావడానికి నేను ఎమ్మెల్యే అంత బంటు అని చెప్పుకుంటూ తిరిగే బడా కాంగ్రెస్ పార్టీ నాయకుల పాత్ర బలంగా ఉందని మండల కాంగ్రెస్ కార్యకర్తల మాట విడుపు, దీనికి కారణం అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చి మండలం అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపించుకున్నామన్న కారణంతో బిర్రవీగినా మండల నాయకులు. నేను అన్న మాట ఎమ్మెల్యే వింటాడన్న బల కారణం మాటలు సర్పంచుల ఎన్నికల్లో డీల తీసిన మండల నాయకుల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులను మార్చాలన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు, కాదంటే రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి ఘోర ప్రభావం ఎదురు చూడక తప్పదు.

**సర్పంచుల గెలుపు ఓటమిలను పక్కన పెడితే**

హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి



ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తదుపరి ఉపది హామీ పథకం లో మహాత్మా గాంధీజీ పేరు తీసివేయడం పై కేంద్ర ప్రభుత్వం బీజేపీ తీసుకునే నిర్ణయాల పై నిరసన కార్యక్రమం ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లో లీడర్ గికురూ రవీందర్ , డిసిసి జనరల్ సెక్రెటరీ చిట్టిమల్ల రవీందర్ డిసిసి అధికార ప్రతినిధి ఐ రెడ్డి సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడిగే పర్శారములు ,ఎండి కుత్బొద్దిన్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిన వేణుగోపాల్ మండల మీడియా సెల్ కన్వీనర్ జిల్లెల్ల రమేష్ మండల ఉపాధ్యక్షులు పచ్చిమట్ల జగన్, ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామ సర్పంచులు మరియు వార్డ్ మెంబర్లు , ఇందుర్తి సర్పంచ్ చింతపుల నరేందర్, కొండాపూర్ సర్పంచ్ మార్కరాజు, ఉల్లంపల్లి సర్పంచ్ అలువల శంకర్, నావపేట్ సర్పంచ్ , గుళ్ళ రజిత రాజు ఉపసర్పంచ్ మరియు గ్రామ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాసరెడ్డి, గ్రామ అధ్యక్షులు, గాదపాక సునీల్, ఎలగందుల లక్ష్మణ్, కాశ వేణి శివ కుమార్, నరాల రాజయ్య , వడియల సుధాకర్ రెడ్డి, వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, యువజన నాయకులు ఉపాధ్యక్షులు రాణా ప్రతాప్ సింగ్, గట్టు ప్రశాంత్, గొట్టే రఘుబాబు, అజయ్, వడియాల సంతోష్ , మండల సీనియర్ నాయకులు శ్రీ మూర్తి రమేష్ గజ్జల రాములు, బొయిని వంశీ, బడుకోలు దేవేందర్ రెడ్డి, సాంబారు బాబు, రాజేశ్వర రెడ్డి,దోమ తిరుపతి రెడ్డి, బాల కృష్ణచారి ,ప్రభాకర్ సంపత్ ,అనంతరాములు , మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 'ఖని' లో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - బిజెపి పార్టీ కుట్రలకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ప్రదర్శన

**సూర్య-గోదావరిఖని:**

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు ఆదివారం ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇక్కడ ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి తీసివేస్తూ ఆ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న బిజెపి పార్టీ కుట్రలను నిరసనగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రదర్శన గా వెళ్ళి పట్టణ ప్రధాన చౌరస్తా గణేష్ చౌక్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా అధ్యక్షులు బొంతల రాజేష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగ స్వామి, మాదరబోయిన రవి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ స్వతంత్ర ఉద్యమంలో సర్దవంతంగా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలు సంఘటితం చేస్తూ పరాయి పాలకులు దేశం వదిలి పోయే దాకా అవిశ్రాంతంగా పోరాడిన




సందర్భాలను గుర్తు చేశారు. భారత దేశానికి మహాత్మా గాంధీ, నెహ్రూ నాయకత్వం లో దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వతంత్రం వచ్చిన భారత దేశాన్ని విద్యా, వైద్య ప్రాజెక్టులు, పరిశ్రమలు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఐటీ పరిశ్రమలు ఇలా అన్ని రంగాల అభివృద్ధి కి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు. భారత దేశం అభివృద్ధి కోసం అనేక మంది కాంగ్రెస్ నాయకులు ప్రాణాలు అర్పించారని, సాక్షాత్ భారత దేశం అభివృద్ధి కోసం రాజీ లేని విధానాలతో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి,దేశ సమగ్రత, సమైక్యత కోసం కృషి చేసిన గొప్ప నాయకులు కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉన్నారని అన్నారు. దేశ ద్రోహుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనని, భారత దేశ ప్రజలు ఎప్పటికీ మరచి మా పార్టీకి చెందిన మహనీయులను మరచి పోరు అని, భౌతికంగా వారు లేకున్నా ప్రజల హృదయాలలో చిరకాలం జీవించే ఉంటారని చెప్పుకొచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో గాంధీ పేరును తొలగిస్తూ మరో సారి గాంధీ పేరును ఈ దేశ ప్రజల హృదయాల లో లేకుండా చేసే కుట్ర లో భాగంగా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమైన చర్య అని, ఇట్టి చర్యలను దేశ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల ముస్తఫా, సుతారి లక్ష్మన్ బాబు, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, చుక్కల శ్రీనివాస్, ఉమా సాంబ మూర్తి, దూళికట్ట సతీష్, కొమ్ము వేణు, యాకుబ్, పంజా శ్రీనివాస్, శోభా, స్వప్న, శాంతీ, నజీముద్దీన్, మేకల పోషం, ఉల్లంగుల రమేష్, దశార్థం, గడ్డం శ్రీనివాస్, అశోక్, కుంట సాది, బర్ల స్వామి, పీక అరుణ్ కుమార్, హమీద్, కూడుదల శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## -నూతన పాలకవర్గాన్ని అభినందించిన -మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ గా ల్యాగల రాజేశం ఎన్నికైన సందర్భంగా ఆదివారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ని బూరుగుపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ తిప్పాయపల్లి గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు టిఆర్ఎస్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిజేశారు

# వీధి శునకాలకు వింత రోగాలు

## - చూస్తేనే భయం వేస్తోంది

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో శనకాలు అంతుచిక్కని వ్యాధి బారిన పడ్డాయి.వాటి చర్మం మొత్తం ఊడిపోయి బూడిద రంగులోకి మారుతున్నాయి.ఊళ్లో చాలా రోజులుగా కుక్కల శరీరం మీద ఉన్న బొచ్చు రాలిపోతు ంది.రాలిపోయిన చోట పురుగులు ఉంటున్నాయి.ఆ కుక్కలను చూస్తేనే భయం కి గురుతున్న ప్రజలు. అవి వస్తున్నాయి అంటేనే దూరంగా వెళ్ళిపోతున్నారు.పిల్లలు,ముసలోళ్ళు మీద దాడి చేస్తే ఏమన్నా అవుతుందేమోనని ఆందోళనగా ఉంది.ఈ కుక్కలకు ఎవరు ట్రీట్మెంట్ చేస్తలేరు. కనీసం ఊరి అవతల విడిచి పెడితే నన్న బాగుండు అని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్టు,టీ షర్టుల పంపిణీ

**సూర్య - మానకొండూర్**



మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన డాక్టర్. బిఆర్ అంబేద్కర్ యూత్ క్లబ్ క్రీడాకారులకు గ్రామానికి చెందిన కోరు కంటి మధుసూదన్ రావు ( ఎన్ఆర్ఐ) క్రికెట్ కిట్టు, వాలీబాల్, క్యారం బోర్డ్, టీ షర్ట్ లను ఆదివారం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ .. గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడాలపై దృష్టి సారించాలని కోరారు. క్రీడాలతో మానసిక ఉల్లాసంతో పాటు, ఆరోగ్యంగా జీవిస్తామని తెలిపారు. యువకుడిగా ఉన్నప్పుడు నేను కూడా క్రికెట్ క్రీడాలో రాణిస్తూ , రంజిత్ ట్రోఫీలో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. గ్రామ యువత క్రీడలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహంగా తమ వంతు సహాయం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తను అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు యువతకు క్రీడా పరికరాలను అందజేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి క్రీడా పరికలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# మృత దేహానికి నివాళులు అర్పించిన సాంబశివ రెడ్డి

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు శారద గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల సాంబశివరెడ్డి ఆదివారం పరామర్శించి శారద మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన అనంతరం మృతికి గల కారణాలను ఆమె భర్త సదానందం ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, గంగారపు రఘు బాబు, గంగారపు రాహుల్, సదరపు శంకర్ తదితరులు ఉన్నారు.

# ముస్త్యాల గ్రామ నూతన సర్పంచ్ కు ఘనంగా సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం ముస్త్యాల గ్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సుంకరి మహేష్, ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణను మిత్రమండలి సభ్యులు శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నన్ను ఆదరించి నామీద నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముస్త్యాల గ్రామానికి ఎల్లవేళలా వారితో మమేకమై ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఆయన అన్నారు. నేను చెప్పిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి మిత్రులు షేక్ జమీల్ హుస్సేన్, కొండ్ర అంజయ్య, కాపుర బోయిన సతీష్, షేక్ గౌస్ పాషా, షేక్ యాకుబ్, షేక్ ఇంతియాజ్, షేక్ తాజాద్దీన్ బాబా, గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బేరపున్నం చందర్,సుందిల్ల రాజు, బొడ్డుపెల్లి రవి, సిద్ద శేఖర్, సుందిల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్యకోనరావుపేట**





కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోనరావుపేట మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ.... దేశ చరిత్రలో ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన పార్టీ కాంగ్రెస్ అని,దేశాన్ని ఐక్యంగా నిలబెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.పేదల,రైతుల , కూలీలు అణగారిన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**- గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై నిరసన**

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మహాత్మ గాంధీకీ పూల మాల లు వేసి నిరసన తెలిపారు. మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న సంక్షేమ పథకాన్ని మార్చడం మహాత్మా గాంధీని అవమానించడమేనని అన్నారు. బిజెపి ప్రభుత్వం గాంధీని అవమానించి గాడ్సేను ఆరాధిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం పథకం పేరు మార్పుపై కాకుండా పని దినాలను పెంచే విధంగా, వేతనాలను సకాలం లో చెల్లించే విషయంపై దృష్టి పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల పక్షాన ప్రజల హక్కుల కోసం పోరాడుతుందన్నారు సామాజిక న్యాయం సమానత్వం ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ అంకిత భవంతో పనిచేస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చేపూరి గంగాధర్, సర్పంచ్ మస్కూరి కాశీరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, మాజీ జెడ్పిటిసి బండ నర్సయ్య యాదవ్ గొట్టే రుక్మిణి, నిమ్మ పల్లి ఉప సర్పంచ్ మానుక సత్యం, నాయ కులు అంబటి శేఖర్, చారి,రమేష్ రెడ్డి, బొర్ర రవీం దర్, కుమ్మరి దేవదాస్, భగవంతరెడ్డి నారాయణ వెంకటేశం, కళ్యాణ్,కార్తీక్,అతికం శ్రీనివాస్, సదానందం, నాయకులు పాల్గొన్నారు.

# ఐఎంఏ జగిత్యాల శాఖకు జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక అవార్డు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖకు జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు లభించడం జగిత్యాల వైద్య వర్గానికి గర్వకా రణంగా నిలిచింది. శనివారం గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ నగరంలో ఘనంగా నిర్వహించిన ఐఎంఏ జాతీయ స్థాయి సదస్సులో, ఐఎంఏ జగిత్యాల శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి జాతీయ స్థాయిలో ఉత్తమ కార్యదర్శి గా ఎంపికైన సందర్భంగా, ప్రతిష్ఠాత్మక ఐఎంఏ జాతీయ అధ్యక్షుల ప్రశంసా పురస్కారంను అందుకున్నారని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గుడూరి హేమంత్ తెలి యజేశారు. గత ఒక సంవత్సరం కాలంగా ఐఎంఏ జగిత్యాల ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి అత్యంత క్రియాశీల కంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, శాఖ సభ్యులందరినీ సమన్వయం చేసుకుని అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వ హించినందుకు ఈ పురస్కారం లభించిందని ఆయన పేర్కొన్నారు.డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ జగిత్యాలలో రక్తదాన శిబిరాలు, హెచ్‌పివి వ్యాక్సినేషన్ డ్రైవ్‌లు, రక్తహీనత నివారణ కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, వైద్యుల కోసం నిర్వహించిన శాస్త్రీయ సమ్మేళనాలతో పాటు ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించే పలు కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబ డిన విషయాన్ని ఐఎంఏ జాతీయ నాయకత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని ఈ ప్రతిష్ఠా త్మక పురస్కారాన్ని ప్రదానం చేసింది.ఈ సంద ర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌కి, ఐఎంఏ జగిత్యాల శాఖ సభ్యులం దరికీ, మీడియా ప్రతినిధులకు ఈ కార్యక్రమాల విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఐఎంఏ జగిత్యాల శాఖ తరఫున హృదయపూర్వక కృత జ్ఞతలు తెలియజేశారు.ఈ జాతీయ స్థాయి పుర స్కారం జగిత్యాల ఐఎంఏ శాఖ సేవా కార్యక్రమా లకు మరింత ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని అంది స్తుందని, భవిష్యత్తులో కూడా వైద్యుల సంక్షేమం ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా మరిన్ని కార్యక్ర మాలు చేపడతామని శాఖ నాయకత్వం స్పష్టం చేసింది.

# ఈడబ్ల్యూఎస్‌కు చట్టబద్ధమైన కమిషన్ ఏర్పాటు చేయాలి

## - నేడు జగిత్యాలలో ఓసి నాయకుల సన్నాహాక సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయడానికి గాను జాతీయ స్థాయిలో ఓసి లకు చట్టభద్దమైన కమిషన్ ఏర్పాటు చేయాలనీ ఓసి సామాజిక సంక్షేమ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పద్మ నాయక సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిలేని సాగర్ రావులు కేంద్ర ప్రభుత్వాకి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జగిత్యాలలో కిషన్ రెడ్డి, సాగర్ రావు లు మాట్లాడుతూ జనవరి 11న హన్మకొండలోని ఆర్ట్స్, సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో ఈడబ్ల్యూఎస్ పథకాన్ని పక్కద్భందిగా అమలు చేయడంతో పాటు పాటు ఓసి ల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సామాజిక సంఘాల ఆధ్వర్యంలో "ఓసి ల సింహ గర్జన" పేరిట భారీ బహిరంగ సభ జరుగుతుందని పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభను విజయవంతం చేయడానికి సోమవారం ఉదయం 10 గంటలకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మ నాయక సంక్షేమ సంఘం ఫంక్షన్ హాలులో ఓసి నాయకుల జిల్లా సన్నాహక సమావేశం జరు గుతుందని దీనికీ జిల్లాలోని ఓసి నాయకులు, నాయకురాళ్లు హాజరు కావాలని వారు కోరారు. జగిత్యాల జిల్లా స్థాయి సన్నాహక సమావేశానికి ఓసి సామాజిక సంక్షేమ సంఘాల జాతీయ అధ్య క్షులు పోలాడి రామా రావు ముఖ్య అతిథిగా హాజరువుతున్నారని, జాతీయ నాయకులు పెండ్యా ల కేశవరెడ్డితో పాటు చీటి శిరీషా రావు, జగి త్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు కోప్పర వెంకట్ రెడ్డి, జగిత్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పుల్లూరి సత్యనారాయణ, జగిత్యాల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మోతే ఉమాపతి శర్మ, తదితరుల నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు జరిగా యి.ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా పార్టీ అధ్యక్షు లు సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జరిగాయని,ఆనాడు గాంధీ నేతృత్వంలో స్వతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమా లు చేపట్టిందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య ఓదెల**

ఓదెల మండలం హరిపురంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం బాధిత కుటుం బనికి సీఎంఆఫ్ చెక్కు పంపిణీ చేసిన ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజాస్వామ్యం,లౌకికత్వం,సమాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలని తెలియజేసారు.పేదలు,రైతులు,కార్మికులు, మహిళ లు,యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు.నేటి పరిస్థిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత ముందుకు తీసుకెళ్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు , కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్యే మక్కన్ సింగ్ , ఎంపీ వంశీ కృష్ణ మన ప్రియతమ నాయకులు పెద్దపల్లి శాసన సభ్యులు విజ్జాన్న నాయకత్వం లో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి విజపాల్ రెడ్డి , అమ్ముల రజిత- బిక్షపతి, ఓదెల దేవస్థానం ధర్మకర్త గంట రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్,వార్డ్ సభ్యులు బొమ్మ ఐలయ్య, కాసారపు చిన్న ఐలయ్య, గాజుల శివశంకర్, గుండేటి మహేందర్,తోట్ల నాగయ్య, కాసారపు నాగేంద్ర బాబు,గుండేటి కిష్టస్వామి, తుమ్మల సురేష్,మాకోటి రాజయ్య, గుండేటి కనుకయ్య,మాకోటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మహంకాళి చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.భారత జాతీయ కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ఈ దేశ స్వాతంత్ర్య కాంక్షకు పుట్టిన ఒక గొప్ప ఉద్యమమని నాయకులు కొనియాడారు. 1885లో స్థాపించబడిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్రత, లౌకికవాదం, ప్రజాస్వామ్య విలువల కోసం అలుపెరగని పోరాటం చేస్తోందని వివరించారు.నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ముఖ్యంగా గాంధీ-నెహ్రూ కుటుంబం ఈ దేశం కోసం చేసిన త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు.జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారతానికి పునాదులు వేస్తే, ఇందిరా గాంధీ గరీబీ హటావో నినాదంతో పేదరికంపై ఉక్కుపాదం మోపారని, రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన టెలికాం విప్లవం, కంప్యూటర్ విజ్ఞానం వల్లే నేడు భారత్ ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగంలో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు అధికారం కంటే ప్రజల సేవకే ప్రాధాన్యతనిస్తూ పార్టీని నడిపిస్తున్నారని కొనియాడారు.

# రోడ్డు మరమ్మతు చేయండి

**- గ్రానైటు లారీలను అదుపు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఏఓ కి వినతి పత్రం అందజేసిన అక్కపెల్లి రవీందర్**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలము నల్లగొండ దేవస్థానం నుండి దొంగలమర్రి ఎక్స్ రోడ్ వరకు ప్రధాన రహదారి తారు రోడ్డు చెడిపోయి ప్రయాణికులు అనేక ఇబ్బందులు అవస్థలు పడుతున్నారు. ఏదో విధమైన ప్రమాదము లేక తృటిలో తప్పే ప్రమాదంలు జరుగుతు న్నాయి. మరణించడం లేదా తీవ్రమైన ఆక్సిడెంట్లు జరగడం చూసేవారిని కలిసి వేస్తుంది. ఈ మార్గము ద్వారా గ్రానైట్ లారీలు అధిక బరువుతో ఇష్ట రాజ్యాంముగా నస్తుండడంతో రోడ్డు చెడిపోయి ప్రమాదకరంగా మారినది. అందువలన ఈ రోడ్డు మార్గముపై శ్రద్ధ చూపి రోడ్డు మరమ్మతులు వెంటనే చేయిం చేందుకు ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఏఓ హకీమ్ కి ఫిర్యాదు ఇచ్చినట్లు ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ తెలిపారు. ఇట్టి ప్రధాన రహదారిపై ప్రతినిత్యం వేల సంఖ్యలో భక్తుల ప్రయాణాలు జరుగుతుంటాయి. ప్రస్తుతం నల్లగొండ లక్ష్మి నరసిం హ స్వామి వారి జాతర మరియు సమ్మక్క సారలమ్మ జాతర మొదలగు కారణాల వల్ల భక్తుల రద్దీ ఇంకా పెరుగుతుంది. కావున ఇప్పటినుండే ముందు జాగ్రత్త వహించి ఈ ప్రధాన రహదారికి మరమ్మతులు చేయాలని భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరగకుండా చూడాలని, ఇందుకు తగిన మరమ్మత్తులు తొందరగా పూర్తి చేయాలని తన ఫిర్యాదులో అక్కపెల్లి రవీందర్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**





కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేశారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు తొలగించి నందుకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ మాట్లాడుతూ దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంలో మైలురాయనీ, భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అత్యంత కీలకమని,స్వాతంత్ర్య పోరాటం నుంచి ఇప్పటి వరకూ దేశాన్ని ముందుకు నడిపించిన అనేక చారిత్రక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే జరిగాయన్నారు. భారత రాజ్యాంగం, సార్వత్రిక ఓటు హక్కు, సెక్యులరిజం, ఫెడరలిజం వంటి ప్రజాస్వామ్య మూల స్తంభాలను బలపరిచిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పేదలు, రైతులు, కార్మికులు, విద్యార్థుల కోసం తీసుకువచ్చిన చట్టాలు భూ సంస్కరణలు, ఉపాధి హామీ, ఆహార భద్రత చట్టం , విద్య హక్కు చట్టం వంటి కార్యక్రమాలను ఎన్నో ప్రవేశపెట్టారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్న నేటి పరిస్థితుల్లో, కాంగ్రెస్ ఆలోచనా విధానం ఇప్పటికీ ప్రాసంగికమే అన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నామన్నారు.దేశ ఐక్యత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలంటే కాంగ్రెస్ పాత్ర అనివార్యమని తెలియజేస్తున్నామన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నుంచి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్మా గాంధీ పేరును తొలగించి ఒక దుశ్చర్యకు తెరలేపిందని, మహనీయులను అవమానించిన కారణంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కరీంనగర్ డీసీసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమ చేపట్టడం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తిగా దేశ గౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ విధానం కొనసాగుతోందన్నారు. ఉపాధి హామీ నుంచి జాతి పిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారతదేశ గ్రామీణ కార్మికులకు గౌరవం, ఉపాధి, న్యాయమైన, సకాలంలో పరిహారం పొందే హక్కును పొందేందుకు మేము సమిష్టిగా పోరాడుతామని తెలియజేస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను మానుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లెం సత్యనారాయణ రెడ్డి సర్పంచులు కోరకండ్లశ్రీనివాస్-ముష్మె కుమార్ ఉప సర్పంచ్ ఆరెల్లి రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్ ధర్మకర్తలు కారింగుల రాజేందర్ బొమ్మ శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య మర్రి వీరారెడ్డి బైరెడ్డి కొండల్ రెడ్డి మేకల సురేష్ మూడెడ్ల రమేష్ తోడేటి కిషన్ ఎండి అజ్జర్ మారేపల్లి వేణు రావుల రాజబాబు గైకోటి రాజు తోడేటి మధు సరిగుమ్ముల సదానందం పెరుమండ్ల రవికుమార్ మారపల్లి సుజన్ బాబు ఆరే రమేష్ రెడ్డి మంకుబలయ్య భోగం పృథ్వీరాజ్ రేణిగుంట్ల రవీందర్ గూడెపు ఓదెలు తాడెం దిలీప్ మారెపల్లి సదయ్య జిల్లెల్ల జలంధర్ రెడ్డి కంచర్ల రవి బెల్లం ఐలయ్య నల్లగొండ నరేష్ జక్కు కుమారస్వామి మాచర్ల శ్రీనివాస్ పరకాల మురళి బీన వేణిమైపాల్ యాదవ్ గొట్టె రాజశేఖర్ భోగం చిరంజీవి డిష్ రాజు భోగం సాయిరాం నేరెళ్ల సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ చిరుత....

**- మరిమడ్లలో గొర్ల మందపై చిరుత దాడి**

**- భయాందోళనలో గ్రామస్తులు రైతులు**



**సూర్య కోనరావుపేట**

గత రెండు రోజులుగా చిరుత సంచారంతో మండలంలో కలకలం రేపుతోంది. కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లిలో చిరుత సంచారం మరువక ముందే మరిమడ్ల అటవీ శివారులోని సింజాల్ అటవీ ప్రాంతంలో గొర్ల మందపై దాడి చేసి ఓ గొర్రెను ఎత్తుకెళ్లింది. గ్రామానికి చెందిన గొర్ల కాపరులు రోజు మాదిరిగానే తమ గొర్లను మేత కోసం అడవికి తోలుకెళ్లారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం తొట్ల పరుశరాములు గొర్ల మందపై చిరుత దాడి చేయడంతో కాపర్లు కేకలు వేయడంతో గొర్రెను విడిచిపెట్టి పారిపోయింది. అటుగా వెళ్లి మరో మందపై దాడి చేసి ముచ్చర్ల మహేందర్ అనే కాపర్ కి చెందిన గొర్రెను ఎత్తుకెళ్లింది. అయితే చిరుత దాడితో గ్రామస్తులు రైతులు పశువుల కాపరులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న ఎఫ్ఎస్ఓ ఆయుబ్ చిరుత దాడిలో గాయపడ్డ గొర్రెను పరిశీలించారు.అనంతరం అటవీ శివారు ప్రాంతంలో పరిశీలించారు. చిరుత దాడి జరిగినట్లు గుర్తించామన్నారు. రైతులు, పశువుల కాపర్లు అటవీ శివారు ప్రాంతాల్లోకి వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లవద్దని సూచించారు. అటవీ శివారు ప్రాంతానికి ఉండడంతో వన్య ప్రాణులు గ్రామ శివారులోకి వస్తున్నాయన్నారు. గ్రామస్తులు పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**- పొలాలకు వెళ్లాలంటే భయమేస్తుంది**

**కుమ్మరి దిలీప్,మరిమడ్ల**

చిరుత దాడితో గ్రామంలో రైతులందరం భయపడుతున్నాము.ఒంటరిగా పొలాలకు వెళ్లాలంటే భయమేస్తుంది.చిరుత దాడులతో ప్రాణనష్టం జరగకుండా అధికారులు చిరుతను పట్టుకొని వేరే చోటుకి తరలించాలి..

## ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా బోయినపల్లి ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శిగా కొక్కుల రాజేష్ ఎన్నిక కాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యా వ్యవస్థ పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎ. నరేందర్ రావు, ఉపాధ్యక్షులు వి. రాజశేఖర్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, జిల్లా బాధ్యులు కస్తూరి శ్రీధర్, తీగల శ్రీనివాస్, భోగమల్లేశం, మలహాల్రావు, రజినీకాంత్, రమేష్, రాజేశ్వర్, చంద్రశేఖర్, రవీందర్, రామకృష్ణ, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

## ముస్త్యాల గ్రామ నూతన సర్పంచ్ కు ఘనంగా సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సుంకరి మహేష్, ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణను మిత్రమండలి సభ్యులు శాలువా తో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నన్ను ఆదరించి నామీద నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముస్త్యాల గ్రామానికి ఎల్లవేళలా వారితో మమేకమై ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**-నూతన పాలకవర్గాన్ని అభినందించిన -మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**కొడిమ్యాల**

కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ గా ల్యాగల రాజేశం ఎన్నికైన సందర్భంగా ఆదివారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ని బూరుగుపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ తిప్పాయపల్లి గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు టిఆర్ఎస్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిజేశారు

## ధనుర్మాసంలో పూజలు వేయి సంవత్సరాల పూజకు సమానమైన ఫలితాన్ని ఇస్తాయి

**-రామాలయంలో ధనుర్మాసం ఉత్సవాలు**

**-అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ధనుర్మాసంలో పూజలు వేయి సంవత్సరాల పూజకు సమానమైన ఫలితాన్ని ఇస్తాయని అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యులు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాసం ఉత్సవాలు ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశించే (సుమారు డిసెంబర్ 14/15 నుండి జనవరి 14/15 వరకు) ఒక నెల రోజుల పవిత్రమైన హిందూ కాలం, ఇది విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన దిగా భావిస్తారు. ఈ మాసంలో చేసే పూజ, వ్రతాలు వేయి సంవత్సరాల పూజకు సమానమైన ఫలితాన్ని ఇస్తాయని ఆయన అన్నారు. గోదాదేవి (ఆండాళ్) రచించిన 'తిరుప్పావై' పారాయణం చేయడం, ప్రత్యేకించి తిరుమల వంటి ఆలయాలలో సుప్రభాతానికి బదులుగా పాడటం ఈ మాసం ప్రధాన విశేషాలు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు, "నెలలలో నేను మార్గశిర మాసాన్ని" అని చెప్పాడు. కాబట్టి ఋషులు ఈ మాసాన్ని భక్తి కార్యకలాపాలకు అంకితం చేస్తారు. సంక్షిప్తంగా, ధనుర్మాసం అనేది భక్తి, ఆధ్యాత్మికతతో నిండిన సమయం, దీనిలో విష్ణువును స్మరించడం, 'తిరుప్పావై' వంటి స్తోత్రాలను పఠించడం ద్వారా గొప్ప పుణ్యం లభిస్తుందని హిందూ సంప్రదాయం వివరిస్తుంది. రామాలయంలో ప్రతి రోజు పూజలు నిర్వహిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి 200మీ,400మీ పరుగులలో బంగారు పతకాలు పొందిన కాంటేవాడ రాధ

**-జనవరి 30 నుండి రాజస్థాన్ అజ్మీర్ పటేల్ స్టేడియంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం, కరీంనగర్ నందు నిర్వహించిన 12వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ పోటీలలో 50ల మహిళ విభాగం 200మీటర్లు,400 మీటర్ల పరుగు పోటీ లో పెద్దపల్లి జిల్లా నుండి పాల్గొన్న జీడీకే 8వ కాలనీకి చెందిన కాంటేవాడ రాధ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. సింగరేణి ఆర్జీ-3 ఓసీపీ-1 గని ఉద్యోగి కాంటేవాడ బుగ్గాజీ భార్య రాధ గత 3సంవత్సరాలుగా అథ్లెటిక్ గా రాణిస్తున్నారు. ఈ ఈవెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన రాధకు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గజవెల్లి పురుషోత్తం, కల్లెం మహేందర్ రెడ్డి అభినందనలు తెలుపుతూ జనవరి 30 నుండి రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్లోని పటేల్ స్టేడియంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికై పాల్గొంటుందని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన రాధకు బంగారు పతకాలు, ప్రశంసపత్రాలను తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి, కోశాధికారి ఆర్.ప్రభుకుమార్, డి.లక్ష్మీ సమక్షంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోషియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్ చాట్ల అందజేశారు. ఒక గృహిణిగా ఉంటూ,జాతీయస్థాయి అథ్లెటిక్ గా రాణిస్తున్నందుకు రాధకి, ఆమెను ప్రోత్సహించి, మంచి తర్ఫీదునిచ్చే తన గురువుగా ఉన్న తన భర్త బుగ్గాజీలకు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## త్రిపుల్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించిన రామచంద్రం

**సూర్య కోనరావుపేట**

బీ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసి యేషన్ కరీం నగర్ జిల్లా ఆధ్వర్యం లో నిర్వహించిన స్టేట్ స్పోర్ట్స్ మీట్లో కోనరా వుపేట మండ ల కేంద్రా నికి చెందిన బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం గోల్డ్ మెడల్ సాధిం చాడు. కరీంనగర్లో శనివారం జరిగిన పోటీలో త్రిపుల్ జంప్ ఈవెంట్లో పాల్గొని గోల్డ్ మెడల్ పొందాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధిం చడంపై జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్, జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల శేఖర్ జిల్లా క్రీడాకారులు రామచంద్రం కు శు భాకాంక్షలు తెలిపి అభినందించారు.